కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 07, జనవరి 2026 16 పేజీలు



# రామగుండం కేంద్రంగా రాజకీయ కదలికలు జోరు

-ఒక వైపు ఎన్నికల సన్నాహాలు..
-మరో వైపు పార్టీల గెలుపు లెక్కలు
-డివిజన్ స్థాయిలో ఓటర్ల డేటా సేకరణ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

2వ పేజీలో...

# భూంఫట్..!



ప్రభుత్వ భూములకు రక్షణ కరువు
ప్రైవేట్ వ్యక్తులు భూమి అక్రమించుకొని రక్షణ గా గోడ నిర్మాణం
విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను
ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
"మామూలు"గా తీసుకుంటున్న అధికారులు
జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్నా స్థానికులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి అనుకుని ఉన్న గ్రామంలోని ప్రభుత్వ భూమి పై కబ్జాదారుల కన్ను పడింది. లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు ఆక్రమణ దారులు అడ్డదారులు తొక్కుతున్నారు. వీరిని అదుపు చేయాల్సిన అధికారులు మామూలు వీరిని అదుపు చేయాల్సిన అధికారులు "మామూలు"గా తీసుకోవడంతోగా మరింతగా రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా ఏకంగా కబ్జా చేసిన భూమి చుట్టూ ప్రహరీ తన కబ్జా ను దర్జాగా నిరూపించుకున్నాడు. ఇదంతా అధికారుల కళ్ల ఎదుట కనిపించిన చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు.

2 లో..



2 లో..

# కలెక్టర్ సమక్షంలో.. కట్టడాల.. కూల్చివేతలు

నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతపై ఆందోళనకు దిగిన బాధితులు
మంథనిపెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా
4గంటల పాటు స్తంభించిన రాకపోకలు
అవస్థలు పడ్డ ప్రయాణికులు

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం బుధవారంపేట గ్రామపంచాయతీ పరిధిలో కలెక్టర్ సమక్షంలో కట్టడాలు కూల్చివేత జరిగింది. దీంతో మంగళవారం బాధితులు మంథని!!పెద్దపల్లి ప్రధాన రహదారి భారీ ధర్నా నిర్వహించారు. దాదాపు నాలుగు గంటలు రాకపోకలకు స్తంభించి, ప్రయాణికులు అనేక ఇబ్బందిపడ్డారు. కొద్దిరోజుల క్రితమే బుధవారంపేటలో ఉన్న పాత నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారులు, కొత్తగా వెలిసిన ఇండ్లకు అనుమతి ఇవ్వకుండా ఆదేశాలిచ్చారు. బుధవారంపేట గ్రామాన్ని పూర్తిగా



2 లో..

# నోడల్ అధికారులు విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపల్ పరిధిలో ఎన్నికల నిర్వహణ కొరకు భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో నోడల్ అధికారుకు కేటాయించిన ఆయా విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు మరియు నామినేషన్ కేంద్రాలు మున్సిపాలిటీ వారిగా ఎన్ని ఏర్పాటు చేయాలి మరియు ఎక్కడ ఏర్పాటు చేయాలి

## భూంఫట్..!

**(మొదటి పేజీ తరువాయి..)**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం కు ఆనుకొని కోనరావుపేట మండలం పు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం కు ఆనుకొని కోనరావుపేట మండలం కొలనూరు గ్రామం ఉంటుంది. మేజర్ గ్రామలనూరు గ్రామం ఉంటుంది. దాదాపు 30 ఏళ్ల క్రితం బీసీ కులాలలో నిరుపేదలను గుర్తించి, వారికి స్థలంతో పాటు గృహనిర్మాణాలు చేపట్టేందుకు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా గ్రామంలోని సర్వే నెంబర్ 423 425 718 717 720లలోఇంటి నిర్మాణం కోసం 150 గజాల స్థలాన్ని అర్హులైన నిరుపేదలకు కేటాయించి పట్టా సర్టిఫికెట్ అందించింది. ఆ సర్టిఫికెట్ ను గత పాలకులు పక్కన పెట్టి, ఇతర గ్రామాల నుంచి వలస వచ్చిన వారికి, ఆయా గ్రామాల్లో నివాసం ఉంటున్న వారికి వేలల్లో డబ్బులు తీసుకొని స్థలాలు కేటాయించారు. వారికి గ్రామంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేని వారికి ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్ ఇవ్వడం జరిగింది. స్థానికంగా ఉండి, ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్ ఉన్న ఎవరికి ఇండ్లు లేవు. ఉన్నవారికి కూడా 150 గజాలు ఇవ్వాలని పట్టా సర్టిఫికెట్లు ఉన్నది. కావున ఇప్పుడు ఉన్న స్థలాలకు ఒక్కొక్కరికి రెండు గుంటలు నుండి మూడు గుంటలు వరకు కబ్జా చేసుకోవడం జరిగింది. అయితే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనకిచ్చిన 150 గజాల స్థలంతో పాటు మరో మూడు గుంటల భూమిని దర్జాగా కబ్జా చేసుకుని ఆ స్థలం చుట్టూ ప్రహరీ గోడను ఇటీవలే నిర్మించాడు.

స్థానిక సంస్థల ఎన్నికలు రావడంతో అధికారులు బిజీగా ఉంటారని గ్రహించి ఈ తతాంగానికి తెరలేపినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. కబ్జా పర్వం పై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ. లక్షలు విలువచేసే భూమి అధికారుల కళ్ళ ఎదుటే ఆక్రమణకు గురైనప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ కబ్జా పర్వం పైజిల్లా కలెక్టర్ స్పందించి బీసీ కాలనీలో నిరుపేద కుటుంబాలను రీ సర్వే చేయించి 150 గజాలకు పైన స్థలం ఎవరికి ఉందో వారి నుండి స్థలం తీసి నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరుతున్నారు.

# పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామటౌన్, జనవరి 6 ప్రభాతవార్త :**

వివిధరకాల రోగాలతో ఇబ్బందిపడుతూ వైద్యంకోసం ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైనవైద్యం అందించి, వారిమన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి, ఆసుపత్రిలోని ల్యాబ్‌లను, సీటి స్కానింగ్ గదిని, ప్రత్యేక వైకల్య గుర్తింపు, కార్డు (యుడీఐడీ) కేంద్రం, ప్రత్యేక సామర్ధ్యాల మూల్యాంకన కేంద్రం, డయాలసిస్ యూనిట్, జనరల్ వార్డును కలియ తిరిగారు. అలాగే ఆసుపత్రిలో పైఅంతస్తులో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా రోగులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య స్థితిని పరిశీలించి, వారికిఅందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారికి అందచేస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు. ఎన్నిరోజుల నుండి వైద్యం పొందుతున్నారు, క్రమంతప్పకుండా సమయానిక భోజనం పెడుతున్నారా, భోజనం రుచికరంగా ఉన్నదా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షలు చేశారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చిన షేషెంట్లు పూర్తిస్థాయి కోలుకునే వరకు నిరంతర పర్యవేక్షణ చేసి సమగ్రమైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్య అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే హాస్పటల్‌లో సరిపడ మందులు నిల్వఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు.

**- సిటీస్కాన్ చేయించుకున్న కలెక్టర్..:** జలుబు, ముక్కు దిబ్బడ సమస్యతో బాధపడుతున్నందున ఈఎన్‌టీ వైద్యుల సూచన మేరకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా జిల్లా ఆస్పత్రిలో స్వయంగా ప్యారానాసల్ సైనసెస్‌కు సీటీ స్కాన్ చేయించుకున్నారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని, జిల్లాలోని సాధారణ ప్రజలు జనగామ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని నిపుణులైన వైద్య సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో డియంఇ డా. వి. రాజలింగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. మల్లిఖార్జున రావు. ఆర్‌యంఓ డా. లక్ష్మీనారాయణ, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సమక్షంలో కట్టడాలు కూల్చివేత

**(మొదటి పేజీ తరువాయి..)**

సింగరేణి సేకరించాలని, లేదంటే పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించినా కొద్ది రోజులుగా ఆ గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో రామగిరి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ, సింగరేణి అధికారుల సమక్షంలో అక్రమ కట్టడాలనే నెపంతో బుధవారంపేటలోని పలువురు బాధితుల ఇండ్లను కూల్చివేశారు. అయితే ఈ కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఆ ఇండ్ల వద్ద ఎవరులేని సమయంలోనే అధికారులు యంత్రాలతో ఇళ్లను నేలమట్టం చేశారని బాధితులు వాపోయారు. దాంతో ఆగ్రహించిన బుధవారంపేట గ్రామస్తులు మంథని!! పెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సొంత పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకుంటే ఎలా అక్రమమవుతాయని, నోటీసులు లేకుండా కూల్చివేతకు ఎవరు అనుమతి ఇచ్చారంటూ బాధితులు అధికారులను ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా అక్కడే ఉండి కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపిస్తూ, కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేవరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. ధర్నా కారణంగా మంథని!!పెద్దపల్లి ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న గోదావరిఖని వన్, టూ టౌన్ సీఐలు, ఎస్సైలు శ్రీనివాస్, దివ్యతోపాటు స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపారు. అయినప్పటికీ బాధితులు తమ ఆందోళనను విరమించేందుకు ససేమిరా అన్నారు. తదనంతరం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను శాంతింపజేస్తూ సానుకూలంగా చర్చలు జరిపారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీస్కెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు. అయితే నోటీసులు లేకుండా, బాధితులకు సమాచారం ఇవ్వకుండా జరిగిన కూల్చివేతపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## నోడల్ అధికారులు విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అనేది ప్రణాళిక చేసుకోవాలి. ప్రతి పోలింగ్ స్టేషన్ ను మరియు నామినేషన్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్లు ప్రత్యక్షంగా సందర్శించాలి. పోలింగ్ సిబ్బంది మరియు ఆర్వో ల నియామకం, శిక్షణ అందించడం డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ ల ఏర్పాటు, కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ స్టేషన్ ల వద్ద మౌళిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల కోడ్ అమలు, ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాల ఏర్పాటు చేయాలని తెలిపారు. 5 మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఆయా మున్సిపాలిటీలను సందర్శించి ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లతో చర్చించి, తగు సూచనలు అందించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి. అలాగే ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి ఎన్నికలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, జిల్లా నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కేంద్రంగా రాజకీయ కదలికలు జోరు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

ఇంటి చిరునామాలు, ఫోన్ నంబర్లతో సర్వే హడావుడిప్రైవేటు సంస్థలతో రహస్య గెలుపోటముల అంచనాలురామగుండం నగరం కేంద్రంగా పుర, నగరపాలికల ఎన్నికల హడావుడి రోజు రోజుకీ పెరుగుతోంది. ఒక వైపు ఎన్నికల నిర్వహణకు సంబంధించి సంబంధిత సంఘం అధికారికంగా ఏర్పాట్లను ముమ్మరం చేస్తుండగా, మరో వైపు ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపోటములపై ముందస్తు అంచనాల కోసం విస్తృత స్థాయిలో సర్వేలు చేపడుతున్నాయి. అధికారిక ప్రక్రియలు బహిరంగంగా సాగుతుంటే, రాజకీయ వ్యూహాలు మాత్రం తెరవెనుక వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి.

**ఎన్నికల నిర్వహణ బాధ్యతలు వహిస్తున్న సంఘం**

రామగుండం పరిధిలోని అన్ని వార్డులు, డివిజన్లలో ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బంది నియామకం, ఓటరు జాబితాల పరిశీలన, మౌలిక సదుపాయాల అంచనా వంటి అంశాలపై సమీక్షలు జరుగుతున్నాయి. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్న లక్ష ్యంతో కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు సమాచారం. అదే సమయంలో రామగుండంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ బలాబలాలపై దృష్టి కేంద్రీకరించాయి. గత ఎన్నికల్లో ఏ వార్డుల్లో ఏ పార్టీకి ఎంత ఆధిక్యం వచ్చింది, ఏ ప్రాంతాల్లో పోటీ తీవ్రంగా ఉండింది అన్న అంశాలపై విశ్లేషణ చేస్తున్నారు. డివిజన్, వార్డు స్థాయిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, వారు ఏయే కాలనీలు, బస్తీల్లో నివసిస్తున్నారు అనే వివరాలను క్షేత్రస్థాయిలో సేకరిస్తున్నారు. పార్టీ



కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ ఓటర్ల అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు, వారి చిరునామాలు, ఫోన్ నంబర్లు నమోదు చేసుకుంటూ ప్రత్యేక డేటాబేస్‌ను సిద్ధం చేస్తున్నారు.

**డేటా రాజకీయాలకు శ్రీకారం**

రామగుండంలో ఈసారి ఎన్నికలు పూర్తిగా డేటా ఆధారితంగా సాగనున్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. వయస్సు, వృత్తి, సామాజిక వర్గాలు, స్థానిక సమస్యలు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఓటర్లను వర్గీకరిస్తున్నారు. ఏ ప్రాంతంలో ఏ సమస్య ప్రధానంగా ఉంది, ఆ సమస్యపై ప్రజల అభిప్రాయం ఏ విధంగా ఉందన్న అంశాలను సర్వేల ద్వారా గుర్తించి ప్రచార వ్యూహాలను మార్చుకుంటున్నారు.

ప్రైవేటు సర్వేల ప్రభావం

పార్టీల అంతర్గత సర్వేలకే పరిమితం కాకుండా, రామగుండంలో ప్రైవేటు వ్యక్తులు, సంస్థల ద్వారా కూడా గెలుపోటములపై సర్వేలు జరుగుతున్నాయి. రాజకీయ విశ్లేషణలో అనుభవం ఉన్న సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని, రహస్యంగా అభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ సర్వేల నివేదికలను పార్టీ అధిష్ఠానాలకు చేరవేసి, అందులో సూచించిన అంశాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక, ప్రచార పద్ధతుల్లో మార్పులు చేయాలని భావిస్తున్నారు.

**అభ్యర్థుల ఎంపికపై ప్రభావం**

సర్వేల ఫలితాలు అభ్యర్థుల ఎంపికపై కీలక ప్రభావం చూపే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొన్ని వార్డుల్లో బలహీనతలు ఉన్నట్లు తేలితే కొత్త ముఖాలను తెరపైకి తేవాలన్న ఆలోచనలు జరుగుతున్నాయి. మరికొన్ని చోట్ల స్థానికంగా పట్టున్న నేతలకు మరోసారి అవకాశం ఇవ్వాలన్న నిర్ణయాలు తీసుకుంటున్నారు. గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని పార్టీలు నిర్ణయించుకున్నాయి.

రామగుండంలో పెరుగుతున్న ఉత్కంఠ

ఈ అన్ని పరిణామాలతో రామగుండం నగరంలో రాజకీయ ఉత్కంఠ పెరుగుతోంది. అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణపై దృష్టి పెట్టగా, రాజకీయ పార్టీలు మాత్రం గెలుపే లక్ష ్యంగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి. సర్వేల ఆధారంగా రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉండటంతో, రానున్న రోజుల్లో రామగుండం కేంద్రంగా రాజకీయ కదలికలు మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది. పురపోరు ముంగిట.. అధికారిక ఏర్పాట్లతో పాటు తెరవెనుక రాజకీయ లెక్కలు ఆసక్తికరంగా మారుతున్నాయి.

# సాయం చేసే చేతులే మిన్న

**-రామగుండం ఎం ఎల్ ఏ సతీమణి మనాలి ఠాకూర్**

**-325 మంది విద్యార్థులకు రూ.1.40 లక్షల విలువ చేసే షూస్ ఉచితంగా పంపిణీ**



గోదావరిఖని, ప్రభాతవార్త:



పిన్నింటి కు టుంబం మరో సారి తమ సేవా మనసును చాటు కుంది. గోదా వరిఖని వాస్త వ్యులైన పిన్నింటి రవీందర్ రెడ్డి- సరళ దంపతుల మనవడు పిన్నింటి సమర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గాంధీపార్క్‌లో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదువుతున్న 325 మంది విద్యార్థిని-విద్యార్థులకు రూ.1.40 లక్షల విలువ చేసే షూస్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు షూస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న" అని పేర్కొంటూ, సమర్ రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించిన పిన్నింటి రవీందర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. చిన్నారుల అవసరాలను గుర్తించి విద్యా రంగానికి తోడ్పాటు అందించడం ప్రశంసనీయమని ఆమె కొనియాడారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు ఆనందంతో షూస్‌ను స్వీకరించారు. చదువుతో పాటు శుభ్రత, ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని మనాలి ఠాకూర్ పిల్లలకు సూచించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాలుగవ తరగతి విద్యార్థిని శివన్య చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఆమె ప్రతిభను గుర్తించిన మనాలి ఠాకూర్ విద్యార్థినిని సన్మానించి నగదు బహుమతిని అందజేశారు. చిన్న వయసులోనే ప్రతిభను ప్రోత్సహించడం అవసరమని ఆమె అన్నారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఉపాధ్యాయుడు నల్ల రవిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం కీలకమని పలువురు వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల విద్యాశాఖ అధికారి జింక మల్లేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎ. మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఐలేని రాంరెడ్డి, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మెంతల దేవేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, స్వామి గౌడ్, కొక్కిరాల శ్రీనివాస్ రావు, కంది రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే దాతలైన పిన్నింటి రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమాలే సమాజానికి నిజమైన బహుమతులని చాటుతూ, సమర్ రెడ్డి జన్మదినాన్ని పిన్నింటి కుటుంబం అర్థవంతంగా నిర్వహించడం గోదావరిఖని ప్రాంతంలో అభినందనలు పొందింది.

## నేరాలు-దారుణాలు

## బండపల్లిలో అక్రమ మట్టి రవాణా ట్రాక్టర్లు సీజ్

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మం గళవారం సాయంత్రం పోలీ సులు పట్టుకు న్నారు. గ్రామంలో ఎటు వంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారంతో చందుర్తి ఎస్ఐ జె. రమేష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మట్టిని అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ముందస్తు అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపట్టినా లేదా రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు, పట్టుబడిన ట్రాక్టర్లపై తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత రెవెన్యూ అధికారులకు నివేదిక పంపినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి 8 ట్రాక్టర్ ద్వారా మట్టిని తరలిస్తుండగా ఇందులో రెండు ట్రాక్టర్లకు అనుమతి లేకపోవడంతో కట్టుకున్నట్లు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న ఇసుక టాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. వట్టిమల్ల గ్రామానికి చెందిన ఇస్లావత్ విజయ్ అనే వ్యక్తి ట్రాక్టర్ టి ఎస్ 023 బి 4375 గల దాని లో మూల వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను దొంగతనంగా తరలి స్తుండగా మంగళవారం తెల్లవారుజామున పట్టుకున్నామన్నారు. మండల పరిధిలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

గంజాయి విక్రయదారుల అరెస్టు

చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: యువత మత్తు పదార్థాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును ఆశయం చేసుకోవద్దని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండలంలోని కొలనూరు గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని రిమాండ్ కు తరలించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొలనూరు గ్రామంలోని కట్టచెరువు వద్దకి గంజాయి అమ్ముతున్నారని పక్కా సమాచారం మేరకు కట్ట సమీపంలో పోలీసులు నిగా కట్ట సమీపంలో పోలీసులు నిఘా పెట్టగా ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి కొలనూరు కట్ట పై నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించగా వారిని పట్టుకున్నామన్నారు. వారి వద్ద నిషేధిత గంజాయి 50 గ్రాములు, బైక్, 2 ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మాలోత్ వంశీ భూక్య రెడ్డి తండా, బానోత్ ఆనంద్ నాయక్, తమ్మిడి పృథ్వీరాజ్ కరీంనగర్‌నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. గంజాయి విక్కయదారుల పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై ప్రశాంత్ రెడ్డి, కానిస్టేబుల్స్ విశాల్, నాగరాజు, తిరుపతి లను సిఐ అభినందించారు. ఈ సమావేశంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, కానిస్టేబుళ్లు ఉన్నారు.

## వేకాట స్థావరంపై పోలీసుల దాడి

కాల్వశ్రీరాంపూర్: ప్రభాతవామ్తండలం లోని గంగారం గ్రామంలో మంగళ వారం వేకాట స్థావరంపై పోలీసులు దాడిచేశారు పక్కాసమాచారం మేరకు చేప ట్టిన ఈదాడిలో వేకాట ఆడుతున్న అదే గ్రామానికి చెందిన 10 మందిని అదుపులోకి తీ సుకున్నామని వీరి నుండి రూపాయిలు 1,670 నగదు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై నీలిమ తెలిపారు. మండల పరిదిలో ఎవరైనా వేకాట ఆడుతున్న సమాచారం తమకు తెలివితె తెలిపిన వారి నీ బహిర్గతం చేయకుండా ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 13 మందిని మంగళవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు తెలిపారు. ఇందులో 12 మందికి మొత్తం రూ.28వేల జరిమానా విధించారని, రెండవ సారి పట్టుబడిన ఒక వ్యక్తికి 5 రోజుల జైలు శిక్ష విధించారని పేర్కొన్నారు. దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.

## నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం (ఏఎంసీ) నూతన భవన నిర్మాణానికి కోటిన్నర నిధులు మంజూరైనట్లు మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి తెలిపారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఏఎంసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మార్కెట్ కార్యరద్శి ప్రేమ్ కుమార్ మార్కెట్ ఆదాయ వ్యయంపై వార్షిక నివేదిక చదివి వినిపించారు. ఇన్నాళ్లు అద్దె భవనాల్లో కార్యాలయాన్ని నిర్వహించుకున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రత్యేక చొరవతో స్వంత భవనాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నందుకు ఎమ్మెల్యేకు రైతుల పక్షాన రుణపడి ఉన్నామని చైర్మన్ తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. త్వరలో నూతన భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రాంభించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. చైర్మన్ తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పలువురని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, డిఎంవో ప్రవీణ్ రెడ్డి, ఏవో నాగార్జున, డిటి గర్రెపల్లి శంకర్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సర్పంచు లు బంగారి రమేష్, కొత్తూరి లక్ష్మీ మ్ర మొండయ్య ,కార్యదర్శి ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి చలిగంటి రామచంద్రం, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్థాయి హాకీ పోటీలు ప్రారంభం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ స్థాయి హాకీ వార్షిక క్రీడా పోటీలు ఆర్జీ-1 జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ జెండా ఆవిష్కరణ చేసి, టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వంక్రీడాకారులకు జీఎం సూచనలుఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి లలిత్ కుమార్ మాట్లాడుతూ.. సింగరేణి స్థాయి హాకీ పోటీల్లో భాగంగా ఈరోజు ఆర్జీ-1, ఆర్జీ-2, కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా జట్లు పరస్పరం తలపడనున్నాయని తెలిపారు. అలాగే మందమర్రి, బెల్లంపల్లి శ్రీరాంపూర్, ఆర్జీ-3 భూపాలపల్లి, మణుగూరు, ఇల్లందు ఏరి యాల జట్లు కూడా ఈ పోటీల్లో పాల్గొంటు న్నాయని వివరించారు. ఏఐటీ యూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, ఎస్‌వోటు జీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధులు పెరుమాళ్ల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు, ఎక్స్‌ప్లోరేషన్ డీజీఎం రమేష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని యువకుడి అదృశ్యం

చందుర్తి, జనవరి 6: ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన చంద నపు సురేష్ అనే యువకుడు గత రెండేళ్లుగా మతిస్థి మితం లేక అదృశ్యమయ్యాడు. మంగళవారం యువకుడి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. యువకుడి ఆచూకీ లభిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో హమాలి కార్మికుడి మృతి

మానకొండూరు, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సదాశివపల్లి గ్రామంలో ద్విచక్ర వాహనాన్ని ట్రాలి ఆటో ఢీకొన్న సంఘటనలో అల్లం రాజయ్య (56) అనే హ మాలి కార్మికుడు మృతి చెందినట్లు మంగళ వారం తెలిపారు. మానకొండూరు గ్రామానికి చెందిన అల్లం రాజయ్య సదాశివ పల్లి లోని ఓ రైస్ మిల్లులో హమాలిగా పనిచేస్తున్నాడు. పని ముగించుకుని సదాశివ పల్లిలో రోడ్డు దాటుతుండగా ట్రాలీ ఆటో డ్రైవర్ అతివేగంగా నిరక్ష్యంతో డ్రైవింగ్ చేసి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో రాజయ్య కిందపడ్డాడు. తీవ్ర గాయాలైన రాజయ్యను కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్య లు పరీక్షిచి మరణించినట్లు తెలిపారు. తన భర్త మృతికి కారణమైన ఆటో డ్రైవర్ నాంపల్లి ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ సంజీవ్ తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్టు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్



శివారులో వాహన తనిఖీలు చేస్తున్న పోలీ సులు చూసి పారి పోయేందుకు యత్నిం చిన ముగ్గురిని పోలీ సులు అదుపులోకి తీసు కున్నారు. వారిని విచా రించి తనిఖీ చే యగా ద్విచక్ర వాహ నం పెట్రోల్ ట్యాం కులో దాచి ఉంచిన గంజాయి ప్యాకెట్లు లభ్యం కావడంతో ముగ్గురిని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు. నిందితుడు సాయి వర్షిత్ తాను డిసెంబర్ 31 గురించి అరకు వెళ్లి ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొంత గంజాయిని తక్కువ ధరకు తీసుకొని కరీంనగర్లో ఎక్కువ ధరకు అమ్మడానికి తన ఇద్దరు మిత్రులు సాయి కార్తీక్ , సాయి తేజ తో కరీంనగర్ కు వచ్చినట్లు అంగీకరించారు. వారి వద్ద నుండి 300 గ్రాముల గంజాయి ద్విచక్ర వాహనాలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# జాతీయ రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

**అసిస్టెంట్ మోటార్ వెహిల్ ఇన్స్పెక్టర్ రియాజ్**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు రూ. 25 వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించబడు తుందని అసిస్టెంట్ మోటార్ వెహిల్ ఇన్స్పెక్టర్ రియాజ్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్, కేరళ హైస్కూల్లో జాతీయ రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రియాజ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమించి మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు రూ. 25వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుందని ఆయన హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలన్నారు. విద్యార్థులతో రోడ్డు భద్రత సదస్సులో ప్రతిజ్ఞ చేయించారు. సాయి జీనియస్, కేరళ హై స్కూల్స్ కరస్పాండెంట్స్ చౌకి రమేష్, భారీ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఉపయోగించకూడదని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో లక్ష పుష్పార్చన

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిర్నంది నరసింహచారి ఆధ్వర్యంలో ఉదయం తిరుప్పవై సేవ, ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్ కుమార్, పద్మ, ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నర్సయ్య, ఆండల్ గోష్టి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ప్రజా బాట - వినియోగదారుల్లో అవగాహన

భీమారం, ప్రభాతవార్త:




భీమారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏ.ఈ. బి. అశోక్ (మన్నెగూడెం) ఆధ్వర్యంలో గ్రామ రైతులు, విద్యుత్ వినియోగదారులతో నేరుగా పరస్పర చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ భద్రతా చర్యలు, ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకం, సోలార్ రూఫ్ టాప్ పథకం గురించి విపులంగా అవగాహన కల్పించారు. విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తెలియజేస్తే తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ ప్రజా బాట కార్యక్రమంలోసబ్ ఇంజనీర్ ఏ.హరిప్రసాద్, అసిస్టెంట్ లైన్ మెన్ సురేష్, భీమారం సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి - సంజీవ్, ఉపసర్పంచ్ పరమేశ్వర్, ప్రజా ప్రతినిధులు చెక్కపల్లి రఘు, పల్లి అర్జున్, రైతులు సురేష్, విశ్వంభర్, రంజిత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజేష్, వినోద్, గంగారాజం, రాజశేఖర్‌తో పాటు పలువురు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించండి

**పిసి పటేల్ కంపెనీ యాజమాన్యంకు సర్పంచ్ వినతి**

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ప్రభావిత గ్రామం రామగిరి మండలం ముస్త్యాలలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని పీసీ పటేల్ కంపెనీ యాజమాన్యానికి సర్పంచ్ సుంకరి మహేందర్ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఓసీపీ5 నిర్వాసితుల గ్రామాని కి చెందిన భూములు ప్రాజెక్టు కోసం సేకరించడంతో చాలామంది నిరుద్యోగులుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడిరదన్నారు. గతంలోనే సింగరేణి యాజమాన్యం ఓసీపీలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ప్రాతిపదిన ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిందని, ఓసీపీ5 లో కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న పిసి పటేల్ క్యాంపు కూడా తమ గ్రామ స్థలంలోనే కొనసాగుతున్నదన్నారు. కంపెనీలో గ్రామానికి చెందిన వందమందికి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తే వారి కుటుంబాలకు ఉపాధి కలుగుతుందని, కంపెనీలో 80శాతం పనులను భూనిర్వాసితులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. వెంటనే పీసీ పటేల్ కంపెనీ యాజమాన్యం గౌరీ బాయ్ ,పెద్దపల్లి రవిలు స్పందించి త్వరలోనే వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ, వార్డు సభ్యులు నీలం శ్రీనివాస్, గోసీక విజయ్, సుందిళ్ల శారద దేగ సందీప్, సుందిళ్ల కనకతార, గోశిక రాజనర్సు, గుమ్మడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు పల్లెలకు బహుజన వాద భావజాలాన్ని విస్తరించాలి

**పంచాయతీ రాజ్ చట్టం అనుసరించి పరిపాలన కొనసాగించాలి**

**మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సర్పంచుల చేతుల్లోనే బహుజన వాదం భవిష్యత్తు ఆధారపడి ఉందని, పల్లెలకు బహుజన వాద భావజాలాన్ని సర్పంచ్‌లు విస్తరించాలని మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన సుమారు వంద మంది సర్పంచులకు బహుజన ప్రజాస్వామిక వేదిక అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ హైకోర్టు చీఫ్ జస్టిస్ బి. చంద్రకుమార్‌తో పాటు మాజీ జడ్పీటిసి గోపగాని సారయ్య గౌడ్‌లు సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ సర్పంచుల కు పంచాయతీరాజ్ చట్టంలోని ముఖ్య అంశములను సర్పంచులకు తెలిపార. సర్పంచులు చట్టాన్ని అనుసరించి పరిపాలన సాగించాలని కోరారు. ప్రభుత్వం సర్పంచులపై భారమైన బాధ్యత మోపిందని, చట్టంలో మతసామరస్యంతోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఉందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి ఆడిట్ నివేదిక పంపకపోతే సర్పంచ్ పదవిని కలెక్టర్ సస్పెండ్ చేయవచ్చనే చట్టం పొందుపరిచారని తెలిపారు. అలాగే గ్రామ సభతోపాటు సాధారణ సమావేశాలు నిర్ణీత గడవలోక పెట్టకుండా గ్రామపంచాయతీ నడుపుతాను అంటే పదవి కోల్పోయే ప్రమాదం కలెక్టర్ చేతుల్లో ఉందని తెలిపారు. రెండు నెలలకు ఒకసారి జరిగే గ్రామ సభలో మహిళా సమస్యలను ప్రస్తావించాలని చట్టంలో ఉందని తెలిపారు. మహిళా సర్పంచులకు మాత్రం ఆరు నెలలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడినట్లయితే సమావేశాలకు రాకున్నా వారి సర్పంచ్ పదవికి ప్రమాదం లేదని తెలిపారు. మహిళలకు మాత్రం సహేతుకమైన ఆరోగ్య కారణాలతో వెసులుబాటు లభిస్తుందని తెలిపారు. సర్పంచులు తమ గ్రామాలలో ప్రజలపై ప్రేమతో తమ విధానాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంధ వేణి సునీతతో పాటు రచయిత ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, జిల్లా కాపు సంఘం అధ్యక్షులు సర్పంచ్ రామస్వామి, రైతు సంఘం నాయకులు మల్లన్న, వివేక్ పటేల్, భీమోదు సురేందర్, బూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, 18 కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

## కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని పి.బి గార్డెన్స్‌లో పిఆర్బిఎం కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ మాట్లాడుతూవిద్యార్థులు క్రమశిక్షణతో పాటు పట్టుదలతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ కష్టపడి చదివిస్తున్నారని ప్రశంసించారు. రానున్న పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటూ శ్రద్ధగా చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని, సమాజంలో గుర్తింపు పొందేందుకు విద్యే ప్రధాన ఆయుధమని తెలిపారు..కులం, మతం అనే తేడాలు లేకుండా అందరూ సమానమేనని, ఐక్యతతో ముందుకు సాగినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సమావేశంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..



# ఘనంగా మాజీ మంత్రి జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మది వేడుకలు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఉదయం నుండే మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి కి తెలిపేందుకు అభిమానులు బారులు తీరారు... జిల్లా నలుమూలల నుండి పార్టీలకు అతీతంగా తండోప తండాలుగాతరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జీవన్ రెడ్డి అభిమానులతో ఇందిరా భవన్ కిక్కిరిసిపోయింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రేన్ సాయంతో జీవన్ రెడ్డి కి భారీ గజమాల వేసి అభిమానం చాటుకున్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి పై రూపొందించిన పాటను జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. రాజకీయాలకు, మతాలకు, కులాలకు అతీతంగా ప్రజలు మద్దతు తెలుపడంతో మల్యాల పంచాయతీ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యను .ప్రగతిశీల భావాలతో ప్రజల మన్ననలు పొందాను. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవ చేసి జగిత్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకువచ్చాను. జవాబుదారీతనం తో జగిత్యాల అభివృద్ధికి కృషి చేశాను. ఇందిరా గాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలు త్యాగం చేశారు అన్నారు యువకులను ప్రజా స్వామ్యం లో భాగస్వాములను చేయాలనే సంకల్పంతో రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సు 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించారు. ఆధునిక విజ్ఞానానికి, సాంకేతిక విజ్ఞానానికి బీజం వేసింది రాజీవన్ గాంధీ. 73, 74 రాజ్యాం సవరణలతో స్థానిక సంస్థలను బలోపేతం చేశారు. స్థానిక సంస్థల బలోపేతం కోసం నిధులు మంజూరు చేసారు. వై ఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంసంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్బర్వర్ కత్తి వెంకటస్వామి, డిసిసి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పొలాస నందయ్య కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్త మోహన్ దుర్గయ్య కొమటాల శ్రీనివాస్ గాజుల రాజేందర్ పుప్పాల అశోక్ కుమార్ దేవల్లి హరికృష్ణ అల్లాల రమేష్ రావు మామిడిపల్లి మహిపాల్ మన్సూర్, దేవేందర్ రెడ్డి , గుంటి జగదీశ్వర్ , చలగల్ సర్పంచ్ రాజేందర్ స్వామి రెడ్డి, రఘువీర్ గౌడ్ మధు గౌడ్ చాంద్ పాషా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాడిపర్తి విజయలక్ష్మి , దేవేందర్ రెడ్డి విప్పరి అనిత, వివిధ గ్రామాల సర్పంచులు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గోపరపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

ఓదెల, ప్రభాతవార్త:



పాడి పశువులకు సమీకృత దానతో పాల దిగుబడి పెరుగుతుందని పశువైద్యాధికారి డాక్టర్ సునిత గారు రైతులకు తెలియజేశారు. ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామములో పశువైద్య శిబిరాన్ని పశుగణ అభివృద్ధి సంస్థ అలాగే పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్దవేని రవి యాదవ్, పశు వైద్యాధికారి డాక్టర్ సునీత, సూపర్వైజర్ రాఘవ ఉచిత మందులు పంపిణీ చేశారు అనంతరం సర్పంచ్ రవి యాదవ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటుగా పాడి పశువులను పెంచాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ మాట్లాడుతూ రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ సూదులు వేసుకోవడం ద్వారా అధిక పాల దిగుబడి పెరుగుతుందని మేలు జాతి దూడలు జన్మిస్తాయని అన్నారు పశు వైద్యులు డాక్టర్ సునిత గర్భకోశ వ్యాధి చికిత్సలు చేశారు గర్భకోశ వ్యాధి చికిత్సలు, కృత్రిమగర్భధారణ, దూడలలో నట్టల నివారణ మందులు, సాధారణ చికిత్సలు చేసి వారికి ఉచిత మందులు అందించారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపు లావణ్య రవీందర్ రెడ్డి వార్డు సభ్యులు జంగం అజయ్ తుంగాని వనిత శ్రీనివాస్ నరేష్, గోపాల మిత్రులు ప్రవీణ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

## -నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం

## -ఎస్.ఈ సుదర్శనం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:




ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ బొంకురి సుదర్శనం మోతే గ్రామంలో మంగళవారం రోజున ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే సంస్థ లక్ష్యం అని, అందరికి అందుబాటులో ఉంటూ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం కోసం ప్రతి విద్యుత్ ఉద్యోగి కృషి చేస్తున్నారని, వినియోగదారులకు ఏ రకమైన సమస్య ఎదురైన సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 1912 ను సంప్రదిస్తే అతి త్వరితంగా సమస్యని పరిష్కరిస్తామని తెలిపారు అలాగే విద్యుత్ వినియోగదారులు భద్రత నియమాలు పాటిస్తూ జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) అంజయ్య ,డివిజనల్ ఇంజనీర్ జగిత్యాల గంగారాం, జగిత్యాల టౌన్ సహాయక డివిజనల్ ఇంజనీర్ జవహర్ లాల్ నాయక్, చల్ గల్ సెక్షన్ సహాయ ఇంజనీర్ శ్రీధర్, మోతే గ్రామ సర్పంచ్ మహేష్ ,స్థానిక పంచాయతీ కార్యదర్శి, స్థానిక రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జనవరి 10వ తారీఖు వరకు అభ్యంతరాలు స్వీకరణ

## మున్సిపల్ ఎన్నికలపై పొలిటికల్ పార్టీలతో సమీక్షలో

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో ప్రకటించిన ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ మున్సిపల్ ఎన్నికల రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమూసాయిదా ఓటర్ల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను, మరియు పొలిటికల్ పార్టీ నాయకులు లేవనెత్తిన అంశాలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే జనవరి 10 వ తేది లోపు వ్రాత పూర్వకంగా తెలపాలని కోరారు. ప్రధానంగా ఒకే కుటుంబానికి చెందిన వారి పేర్లు వేరువేరు వార్డుల్లో ఉండటం, విలీన గ్రామాల్లోని వారందరినీ ఒకే వార్డులో ఉంచకపోవడం, పట్టణంలో ఒకే ప్రాంతానికి చెందిన వారిని రెండు, అంతకంటే ఎక్కువ వార్డుల్లోకి మార్చడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని తెలిపారు. వీటిపై మున్సిపల్ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పొలిటికల్ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లు, పొలిటికల్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు అందుబాటులో యూరియా : ఏవో భాస్కర్

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలానికి మంగళవారం 2400 యూరియా బస్తాలు వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు సింగిల్ విండో, డిసిఎంఎస్, ఆగ్రోస్ కేంద్రాల్లో యూరియా బస్తాలు అందుబాటు లో ఉన్నట్లు తెలిపారు అవసరం ఉన్న రైతులు యూరియా బుకింగ్ యాప్ ద్వారా సాయంత్రం లేదా ఉదయం వేళల్లో బుక్ చేసుకోవాలి అని కోరారు ఆ సమయాల్లో రైతులకు సౌకర్యంగా తొందరగా యూరియా బుక్ అవుతున్నట్లు తెలిపారు యాప్ ద్వారా బుక్ చేసుకోలేని రైతులు సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను లేదా చదువుకున్న యువత ను సంప్రదించాలి అన్నారు. ప్రతీ రోజు సుమారుగా 1000 నుండి 1500 వందల యూరియా బస్తాలు మండలానికి తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, రైతులు ఎవ్వరు కూడా ఆధైర్య పడొద్దని అన్నారువ్యవసాయ విశ్వ విద్యాలయం సూచించిన మోతాదు లో నే యూరియా బస్తాలు వాడాలని కోరారు . అధిక యూరియా వాడటం వలన పంటల పై చీడ పీడలు ఉధృతి పెరిగి అధిక పెట్టుబడి వ్యయం అవుతుంది ఏవో భాస్కర్ తెలిపారు.

# సింగరేణి ఆర్జీ 2లో సిఎంపిఎఫ్ కమిషనర్ భేటీ

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) కమిషనర్ గోవర్ధన్ సంక్షేమాధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ క్లైమ్స్ పరిష్కారం, సవరించిన పెన్షన్ వివరాలు, కొత్త సిఎంపిఎఫ్ నెంబర్ల కేటాయింపు, కాంట్రాక్టు ఉద్యోగుల యొక్క సి కేర్స్ పోర్టల్‌లో డేటా ఎంట్రీ గురించి మాట్లాడి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది రాఘవేంద్ర రెడ్డి, వరప్రసాద్, అనిత, భారతి, సింగరేణి అధికారులు ఆర్జీ 2 డివైపిఎం వంశీధర్, సంక్షేమాధికారులు సాయికృష్ణ, అజీజ్, నరేష్ తదితరులున్నారు.

# ఓటరు నమోదులో జాగ్రత్తలు వహించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఓటర్ ల నమోదు లో జాగ్రత్తలు వహించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎలక్షన్ కమిషన్కు మంగళవారం లెటర్ రాశారుతెలంగాణ మున్సిపల్ అమెండ్మెంట్ యాక్ట్ 17 ఆఫ్ 2025 ప్రకారం గతంలో ఉన్నటువంటి 48 వార్డులను నూతనంగా నిర్మాణం చేపట్టబడ్డ దాదాపు 4000 లబ్ధిదారులకు కేటాయింపు చేయబడిన నూక పల్లి టు బిహెచ్కె అర్బన్ హౌసింగ్ కాలనీని దృష్టిలో ఉంచుకొని, ప్రత్యేకంగా రెండు వార్డులను రెండు వార్డులను పెంచబడేవిధంగా, మొత్తం 48 వార్డులకు 50 వార్డులను ప్రకటించినప్పటికీ, ఈ ఉత్తర్వులు వెలువడటముతో, వాస్తవానికి వాస్తవంగా నూకపల్లి టు బిహెచ్కె అర్బన్ హౌసింగ్ కాలనీ లో 4000 లబ్ధిదారులకు ప్రత్యేకంగా 2 మున్సిపల్ వార్డు చేయవలసి ఉండగా, ఈ అంశాన్ని గతంలో జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, నూకపల్లి టు బిహెచ్ కార్బన్ హౌసింగ్ కాలనీలో ప్రత్యేకంగా ఏవిధమైన వార్డులు ఏర్పాటు చేయకుండ, తిరిగి జగిత్యాల పట్టణంలో ఇంతవరకు ఉన్నటువంటి 48 వార్డులను 50 వార్డులుగా పునర్విభజన చేసి ప్రకటించటముతో, ప్రస్తుతం ఉన్నటువంటి వార్డులు అస్తవ్యస్తం కావటంతోపాటు, నూకపల్లి టు బిహెచ్కె అర్బన్ హౌసింగ్ కాలనీలో స్థిరపడే నివాసితులు కూడా మున్సిపాలిటీ నుండి పొందే సౌకర్యాలు పొందటంలో రాబోయే 5సంవత్సరాల కాలం పౌర సేవలు పొందటములో సమస్యలు ఏర్పడతాయన్నారు.

# సామాజిక సేవకునికి ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట గ్రామానికి చెందిన పాస్టర్, పత్రికా సంపాదకీయుడు, సామాజిక సేవకుడు పల్లె శాంతిరాజును జిల్లాకు చెందిన పాస్టర్లు ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి పట్టణ, మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం రంగంపల్లిలోని బెతస్థ ప్రార్థనా మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న పల్లె శాంతిరాజ్‌ను అభినందిస్తూ సన్మానించారు. కుల మతాలకు అతీతంగా మానవత్వంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు, ఆయా ఆపరేషన్ సమయాలలో ఇప్పటికి 24 సార్లు పల్లె శాంతిరాజ్ రక్తదానం చేయడం యువతకు ఆదర్శనీయమని పాస్టర్ కృపారావు అన్నారు. రాష్ట్రంలో పెద్దపెల్లి జిల్లా మరింత అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని పాస్టర్లు అందరూ ప్రార్థనలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాస్టర్లు ప్రార్థిస్తూ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ప్రభాకర్, ప్రసాద్, డీఎల్ డేవిడ్, నతానియేలు, ఐజాక్, చందర్పాల్, జాన్ కిరణ్, రమేష్ స్టీఫెన్, తిమోతి, నాగేశ్వరరావు, దేవిడ్, రాబర్ట్, అరుణ్ కుమార్, రమేష్, కోటేశ్వరరావు తదితరులున్నారు.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

### జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మన ఊరుమన బడి పనులకు సంబదించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను మంగళవారం జిల్లా కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.అలాగే మెట్ పల్లి, కోరుట్ల మున్సిపాలిటీ లలో ఓటర్ లిస్టులో ఉన్న లోపాలు,అభ్యంతరాలపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలో పలు గ్రామాల్లో తాగునీటి అవసరాల దృష్ట్యా కొత్త బోర్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.కొందరు మాజీ ప్రజాప్రతినిధులు మన ఊరు-మనబడి అభివృద్ధి పనులను పూర్తి చేసినా, బిల్లులు రాలేవని,నిధులు మంజూరు చేయాలని తెలిపారు.ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఈజీఎస్కు మార్చి, ఏఎస్ఆర్ తండా,పాటిమీది తండాలలో నూతన గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం చేపట్టాలని విన్నవించినట్లు పేర్కొన్నారు. అలాగే హెల్త్ సబ్ సెంటర్లకు సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేయాలని విన్నపం చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఘనంగా మండల స్థాయి ప్రజ్ఞ పాటవ పోటీలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మండల స్థాయి 10వ తరగతి విద్యార్థుల ప్రజ్ఞా పాటవ పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ గోదూరు ప్రథమ స్థానంలో నిలువగా, ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి మధు కళాశాల ప్రిన్సిపల్ ఏ సంజీవ్ బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్ విద్యాధికారి బి నారాయణ, మండల అభివృద్ధి పరిషత్ అధికారి సిహెచ్ గణేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ తో పాటు మెమెంటోను ప్రధానం చేశారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

### సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** రోడ్డు భద్రత అనేది సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. మంగళవారం ఆయన మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రోడ్డు సురక్ష అభియాన్ 2026 కార్యాచరణ కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించేలా న్యాయవాదులు కూడా ప్రజల్ని చైతన్యపరచాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఆయన జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, ఏపీపి జి. ప్రణయ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్ మరియు న్యాయవాదులతో కలసి కోర్టు ఆవరణలో పోస్టర్లు అతికించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, మహిళా న్యాయవాదులు కాజీపేట స్రవంతి, ఒజ్జెల శ్రీలేఖ, లోకిని హరి చందన మరియు బార్ సభ్యులు పాల్గొన్నారు.

# వరద కాలువలో నీటిని నింపాలని విన్నవించిన సర్పంచ్‌లు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలో వరదకాలువ లో రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని నింపాలని ఆయా గ్రామాల సర్పంచ్ లు మంగళవారం పట్టణంలో వరద కాలువ ఈఈ సురేష్ కు వినతిపత్రం అందచేశారు. ప్రస్తుతం వరద కాలువలో నీరు పూర్తిగా అడుగంటే అవకాశం ఉన్నందున,వరద కాలువ నీటి పై ఆధారపడి ఉన్న రైతుల మొక్క జొన్న, వరి పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని,దీంతో కొన్ని వేల ఎకరాల పంట నష్టం జరిగే అవకాశం ఉన్నందున రైతులు ఆవేదనలో ఉన్నారని వివరించారు.రైతుల ఇబ్బదులు దృష్టిలో ఉంచుకుని, వరదకాలువ లో రివర్స్ పంపు ద్వారా నీటిని నింపి రైతులను ఆదుకోవాలని, పై నుండి నీరు వచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ అరుణ్ కుమార్,జగ్గాసాగర్, ఆత్మకూర్,ఆత్మనగర్,పాటి మీది తండా,రామ లచ్చక్కపేట సర్పంచ్ లు పుల్ల సాయ గౌడ్,చిట్యాల రాజార్నా, చిలివేరి విజయ విజయ్ గౌడ్,హాపావత్ రాజు, గోపిడి భాగ్య లక్ష్మి,ఉప సర్పంచ్ సంపంగి యమున మైస రెడ్డి,నాయకులు దుద్దుల తిరుపతి, ఆకుల రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్యాలండర్ ఆవిష్కరించారు.ప్రధానోపాధ్యాయురాలు రాణి, డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రమేష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని,పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను,ఆనంద్ శ్రీనివాస్, సురేష్,సంజీవ్ శ్రవణ్ పాల్గొన్నారు.

# జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త** మండల కేంద్రములో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత,ఎం హెచ్ ఎన్ ప్రోగ్రామ్ అధికారి నాగేంద్ర బాబు,డిడిఎం కార్తీక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు,ఎన్ సి డి కార్యక్రమము మరియు టీబీ వంటి కార్యక్రమాలలో పెర్ఫార్మెన్స్ ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర ఆశా కార్యకర్తలు,ఏ ఎన్ ఎం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో ప్రగతి సాధించని వారికీ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్.జీవన జ్యోతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# పేదలకు ఆహారం అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

### లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాం



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** పేదలకు ఆహారం అందించడమే లయన్స్ లక్ష్యమని డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాం అన్నారు. మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆకలి నివారణ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని సాయిరాం కాలనీలో పేదలకు అల్పాహారం అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాం హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు ఆహారం అందించే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అద్భుతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆకలి నివారణ సేవా కార్యక్రమాన్ని పట్టణంలో వివిధ ప్రాంతాల్లో తొమ్మిది రోజులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, పోహార్ తుకారాం, బొమ్మల శంకర్, ముద్దం ప్రసాద్ గౌడ్, మర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాణి లక్ష్మి భాయి ఆత్మ రక్షా ప్రశిక్షణ్ (కరాటే)తరగతులు మంగళవారం సర్పంచ్ గూడూరి తిరుపతి ప్రారంభ్నిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 9 తరగతులు చదువుచున్న బాలికలకు ప్రభుత్వ ఆదేశానుసారం మూడు నెలల పాటు నిర్వహించనున్న కరాటే తరగతులను విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తిరుపతి పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.నేడు సమాజంలో బాలికలు, మహిళలల పై జరుగుతున్న అఘాయిత్యాలను చూస్తున్నట యితే ఈ ఆత్మ రక్షణ తరగతులు ప్రతి ఒక్క విద్యార్థినికి అవసరమే అని తెలిపారు.ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోచంపల్లి లక్ష్మి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ ఈవో నారాయణ,గ్రామ పరిపాలన అధికారి రాజేష్,కరాటే శిక్షకులు కార్తీక్, ఉపాధ్యాయులు రవీందర్, జగన్మోహన్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కందేపికి ఆంధ్ర సారస్వత పురస్కారం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవాడ్తాక్టర్

కందేపి రాణి ప్రసాద్ ఆంధ్ర సారస్వత పురస్కారాన్ని అందుకున్నారు. మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో సిరిసిల్లకు చెందిన స్థానిక సృజన్ పిల్లల ఆసుపత్రికి భాషా సేవా పురస్కారం లభించింది. త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా ఆంధ్ర సారస్వత సేవా పురస్కారాన్ని సృజన్ పిల్లల ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ పిల్లల రచయిత్రి డాక్టర్ కందేపి రాణీప్రసాద్ గుంటూరు జిల్లా అమరావతిలో జరిగిన ప్రపంచ తెలుగు సభల్లో అందుకున్నారు. కర్ణాటక రాష్ట్ర మాజీ స్పీకర్ రమేష్ కుమార్ మహా సహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ శాలువా, గోల్డ్‌మెడల్ అందించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మూడు రోజుల ప్రపంచ తెలుగు మహాసభల సదస్సులో రాణిప్రసాద్ ఆంధ్ర సారస్వత పురస్కారాన్ని అందుకోవడం మన జిల్లాకు గర్వకారణమని సిరిసిల్ల జిల్లా రచయితలు పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా సృజన్ పిల్లల ఆసుపత్రి ప్రిస్కిప్షన్ ప్యాడ్‌పై పిల్లల కోసం తెలుగు పాటను ప్రింటు చేస్తున్నారు. మందులు, ఇంజక్షన్లు ఉండాల్సిన ఆసుపత్రిలో తెలుగుకు చోటు కల్పించడం డా. కందేపి ప్రసాదరావుకు ఉన్న తెలుగు భాషా ప్రేమను తెలియజేస్తున్నది. సృజన్ ఆసుపత్రి గోడల నిండా



తెలుగు పొడుపు కథలు అంటించి ఉండడంతో, పూర్వం నుంచి పొడుపు కథల ఆసుపత్రి అనే పేరును పొందింది. ఆసుపత్రిలోని వైద్య పరికరాలకు, మానవ శరీర అవయవాలకు, వైద్యపరీక్షలకు తెలుగులో పాటలు పొడుపుకథలు రచించిన బాలసాహితీ రాణీప్రసాద్ ప్రశంసనీయురాలని పలువురు పేర్కొన్నారు. ఈ విషయమై డా. రాణీప్రసాద్‌తో మాట్లాడినప్పుడు, తాము గత పాతిక సంవత్సరాలుగా చేస్తున్న తెలుగు భాషా కృషికి ఈనాడు గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ మహాసభలలో అనేక మంది గవర్నర్లు, మారిషస్ దేశాధినేత, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వేలాది మంది అభిమానులు ఉత్సవ వాతావరణంలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు.




## రోడ్డు ప్రమాద నివారణ చర్యలపై వ్యాసరచన పోటీలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

:రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు , వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తల పై అంశం మీద వ్యాసరచన పోటీలను మంగళవారం ప్రైవేట్ పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎం వి ఐ రజిని మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధన పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లజిల్లా రవాణా శాఖ మెంబర్ సంగీతం శ్రీనాథ్, పృథ్వీరాజ్ వర్మ, రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుళ్లు సౌమ్య, రమ్య, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

..ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.

.తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.వైద్యారోగ్య శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అన్ని వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీ.హెచ్.సీ)ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు, ఇతర గదులు, ఆవరణలో పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఏ.ఎన్.ఎం. లతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణీల ఆరోగ్య విషయాలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీని ద్వారా ముందు గానే వ్యాధి లక్షణాలను గుర్తించి, అవసరమైన చికిత్స అందించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. రిజిస్టర్



లు అన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణం, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని వైద్యాధికారికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

అధునాతన పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో ఇండ్ల, స్థలాల కచ్చితమైన కొలతల వివరాలు అందుబాటులోకి వస్తాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. సర్వే అండ్ సెటిల్మెంట్ శాఖ హైదరాబాద్ నుంచి కేటాయించిన మూడు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలు జిల్లాకు చేరుకోగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష భూసర్వే కార్యక్రమం కింద పట్టణంలోని అన్ని గృహ, ఇతర అన్ని వివరాలను పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు నమోదు అవుతాయని వెల్లడించారు. దీంతో ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు ఈ పరికరం ద్వారా సర్వే చేస్తారని, ఆ వివరాలు శాటిలైట్ లో నమోదు అయి, కచ్చితమైన సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాం రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ మోర లక్ష్మీరాజం, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్ పసుల వేణు లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ నారాయణ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని సన్మాన కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ లను ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ నారాయణ కోరగా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని, మధ్యలో ఆగిపోయిన బిల్డింగ్ నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వచ్చే సంవత్సరం లోపు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని



సర్పంచ్ మోర లక్ష్మీరాజం, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, సర్పంచ్ మోర లక్ష్మీరాజం, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్ వేణు, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు స్వామి, ఎడుమల హనుమంత్ రెడ్డి, రావల్లి ఆనందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఘనంగా సంకష్ట చతుర్దశి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



:సిరిసిల్ల పట్టణంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో సంకష్ట చతుర్దశి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు . హోమాలు ఆలే కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బింగి ఇజ్జగిరి మాట్లాడుతూ వరసిద్ధి వినాయక ఆలయాన్ని నూతన పుర నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రతినెల సంకష్ట చతుర్దశి నాడు ఆలయంలో ప్రత్యేక పూజ హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సత్యం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హోం గార్డ్ కుటుంబానికి అండగా ఉంటాం

తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

దేవయ్య కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, 26 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన దేవయ్య మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ తెలియజేశారు. సోమవారం రోజున విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలోని క్రషర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన దేవయ్య అంతః క్రియలలో తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో పాల్గొని దేవయ్య పార్థివదేహానికి ఎస్పి మహేష్ బిగితే పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. స్వర్గస్తులైన దేవయ్య కు భార్య, నాలుగురు పిల్లలు ఉన్నారు. పోలీసు వ్యవస్థకు హోం గార్డ్ దేవయ్య మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ



ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు నాగేశ్వరరావు, రవి, మొగిలి, ఆర్.ఐ మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు..

## ఏబీవీపీ రాష్ట్రకార్యవర్గ సభ్యునిగా వంశీకృష్ణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మంద వంశీకృష్ణ మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు రావుల కృష్ణ నియామక పత్రాన్ని అందజేశారు. మండలానికి చెందిన వంశీకృష్ణ చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించారు. నియమించారు. విద్యార్థులందరిని జాతీయ భావం వైపు నడిపిస్తానని, విద్యారంగా సమస్యలతో పాటుగా స్థానిక సమస్యలపైన పోరాటం చేస్తానని వంశీ కృష్ణ అన్నారు.

## కూరగాయల పంపిణీ

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త. :

సిరిసిల్ల పట్టణంలోని 32 వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి కావ్య కూరగాయల ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందజేసేలా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ కరోనా సమయం నుండి సేవ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల శ్రీశైలం, సురేష్ నాయకులు పాల్గొన్నారు



# మహిళలు ఐకమత్యంగా పోరాడాలి

-మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలి

-అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చెయ్యాలి

-బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్‌ని బలోపేతం చెయ్యాలి

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో మహిళా కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు, చైర్మన్ పీఠం కైవసమే లక్ష్యంగా ప్రతి మున్సిపాలిటీలో ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం కు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ గారు హాజరై, జిల్లలో మహిళా కాంగ్రెస్ కార్యక్రమల పనితీరు, భవిష్యత్ కార్యాచరణ, మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ పాత్ర, సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి, బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ బలోపేతం తదితర అంశాలపై సమావేశం లో చర్చించగా, అధ్యక్షురాలు విజయలక్ష్మి నివేదిక సమర్పించి, వివరించారు. అనంతరం విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో క్షేత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు మహిళలు, యువతులకు ప్రియదర్శిని ఉడాన్ పథకంలో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి చేయడంతో పాటు మహిళా ఆరోగ్యం, మహిళలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమలను సైతం వివరించమని తెలిపారు. మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నామని పట్టణ, మండలం కమిటీలా సమన్వయముతో క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ బలోపేతం కు చర్యలు గైకొంటున్నామన్నమని ఆమె తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం లో మున్సిపల్ ఎన్నికల నాగరా మోగే పరిస్థితి లో ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జగిత్యాల జిల్లాలో మహిళా కార్యాచరణ సిద్ధం చేసి, ప్రణాళికతో ముందుకు సాగే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు, ప్రతి మున్సిపల్ లో చైర్మన్ పీఠం కైవసమే లక్ష్యంగా సమిష్టిగా ముందుకు వెళ్తామన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెడుతుందని, మహిళా అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల పట్టణ ప్రెసిడెంట్, పిప్పరి అనిత, కోరుట్ల టౌన్ ప్రెసిడెంట్ కవిత, మెట్ పెల్లి టౌన్ ప్రెసిడెంట్ హరిత,అల్లాల సరిత, పద్మ సింగరావ్, తాటిపర్తి హరిత రెడ్డి, చరిష్మా రెడ్డి, వల్లెపు రేణుక, రూప తదితరులు ఉన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయంపై రైతు నేస్తం కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ పూడూరు రైతు వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు యూరియా వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం, ఆర్గానిక్ వ్యవసాయం ప్రాధాన్యత, అలాగే నువ్వుల పంట సాగు విధానాలపై వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ అల్దాస్ జానయ్య హర్యానా రాష్ట్ర పర్యటనలో భాగంగా అక్కడ ఆర్గానిక్ పద్ధతుల్లో సాగు చేస్తున్న గోధుమలు, ఆవాలు వంటి పంటల అనుభవాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పూడూరు రైతు వేదిక నుండి రాంరెడ్డి అనే రైతు జానయ్యతో మాట్లాడి ఆర్గానిక్ వ్యవసాయంపై జరుగుతున్న పరిశోధనలతో పాటు ప్రాంతీయ పరిశోధనా కేంద్రాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పండించిన పంటలను ప్రదర్శనగా రైతులకు చూపించాలని కోరారు. అలాగే నువ్వుల విత్తనాలు పొలాస వ్యవసాయ పరిశోధనా కేంద్రం జగిత్యాలలో అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల రైతులు అక్కడ సంప్రదించాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ (టెక్) రాజుల నాయుడు, మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, సర్పంచ్ గోలి ఐలయ్య, మాజీ ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, ఏఈఓలు రాజేష్, శ్రీలత, గ్రీష్మ, తేజస్విని, హెచ్ఈఓ ఎన్. అనిల్, రైతులు పాల్గొన్నారు.

# సహస్ర లింగాల దేవాలయంలో సంకష్టహర చతుర్థి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలోని సహస్ర లింగాల దేవాలయంలో సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని గణనాథునికి పలు పంచామృతాభిషేకాలు భక్తుల సహస్తాలతో నిర్వహించి పలు పుష్పాలతో చక్కగా అలంకరించి గరిక మాలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం స్వామివారికి మంగళ హారతులను నక్షత్ర హారతిని సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వేదమంతో చాలా మద్య నిర్వహించారు అనంతరం భక్తులు గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను



అందజేసి ఆశీర్వచనాన్ని అందజేశారు భక్తులకు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు నలామాసు గంగాధర్ ఆలయ కమిటీ సభ్యులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రోడ్డు భద్రత నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణం చేయాలని జిల్లా రవాణా అధికారి రంగా రావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా వడ్కాపూర్ జడ్పిహెచ్ఎస్, జూలపల్లిలోని జుపిటర్ హైస్కూల్, సుల్తానాబాద్‌లో ఇండియన్ పబ్లిక్ స్కూల్, బేగంపేటలోని జడ్పిహెచ్ఎస్, ధర్మారంలోని సాయి మణికంఠ హైస్కూల్, టిజి మోడల్ స్కూల్, ముత్తారం జడ్పిహెచ్ఎస్, అంతర్గాంలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పెద్దపల్లిలోని నోబుల్ స్కూల్‌లో రహదారి భద్రత అవగాహనపై వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.







## కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ టికెట్టు

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

రాయికల్ ప్రభాతవార్త:





కష్టకాలంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ టికెట్టు దక్కుతుందని,అవకాశవాదులు ఆశపడుతున్నారని అడ్డుకుంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లను మాజీ మంత్రి పరిశీలించి అనంతరం పట్టణంలోని వివిస్ గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి విడతలవారీగా బిల్లులు మంజూరు చేసిందన్నారు.త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్లు రెండు వేలకు పెంచాలని సూచించడంతో 2000 పెంచినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు లేక తొమ్మిదేళ్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందించి అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.మాదిగ కుంటను మురికి కుంటగా మార్చారని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మాదికుంటను శుద్ధిచేసి హుస్సేన్ సాగర్ తరహా జల దృశ్యంగా మారుస్తామన్నారు.బోర్నపల్లి బ్రిడ్జితో రాయికల్ పట్టణం వ్యాపారంలో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,రాయికల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నరసయ్య,కడకుంట్ల నరేష్,రాకేష్,షాకీర్, మున్ను,మొబిన్,శ్రీకాంత్, రాజారెడ్డి,నాగరాజు,అశోక్, భూమయ్య, రాజేష్,శివ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్లేట్ హైస్కూల్లో రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జగిత్యాల ఆర్టీవో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించడం, జీబ్రా క్రాసింగ్ నియమాలను ఫాలో అవ్వడం, అధిక వేగంతో దూసుకెల్లడం లాంటివి చేయవద్దని తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులకు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రమీల, అసిస్టెంట్ వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్ రియాజ్ , పోలీస్ అధికారులు పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మి రెడ్డి,ప్రిన్సిపల్ స్వప్న, ఇన్చార్జి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇంట్లో గోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ధనుర్మాసం చాలా విశిష్టమైనదని, వివిధ రకాల పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రత్యేకంగా మహావిష్ణువును ఆరాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ క్రిస్టియన్ కాలనీలోనీ ఆయన స్వగృహంలో నిర్వహించినటువంటి గోదారంగానాధుల కళ్యాణ మహోత్సవం సంద



ర్భంగా వారు మాట్లాడారు. భగవంతుని పూజా కార్యక్రమాలను చేయడం శుభఫలితాలు ఇవ్వడమే కాకుండా ఇంటికి భోగభాగ్యాలు లభిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ భగవంతుణ్ణి ఆరాధించాలని,ధర్మాన్ని అనుసరిస్తూ అభివృద్ధికి చేయూతనివ్వాలన్నారు. పలు పురాణాలలో తెలపబడినటువంటి పూజా విధానాలను ఆచరించడమే కాకుండా ఇతరులకు తెలియపరచి మాసంలో జరిగే అటువంటి గోదారంగనాధుని కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించుకుంటారని తెలిపారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం ఈ కార్యక్రమాన్ని చాలా గొప్పగా అట్టహాసంగా వివిధ ప్రాంతాలలో నిర్వహించడం, కొనసాగించడం జరుగుతుందని గుర్తు చేశారు. వేదమంత్రాల మధ్య సాంప్రదాయబద్ధంగా శ్రేయోభిలాషులు, బంధుమిత్రుల సమక్షంలో నిర్వహింపబడినటువంటి మహోత్సవంలో భాగంగా గృహాన్ని వివిధ రకాల పుష్పాలతో...మాలలతో చక్కగా అలంకరించి కళ్యాణ ఘట్టానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు గౌతమ్ రావు,కోదండ రామాలయం గౌరవ అధ్యక్షుడు తుమ్మల రమేష్ రెడ్డి, వికాస తరంగిణి సభ్యుడు మాజీ కార్పొరేటర్ గోనె రాజి రెడ్డి, కోదండ రామాలయం కార్యదర్శి, ముస్కు రాజి రెడ్డి, ఉమా రాణి, సిహెచ్ అరుణ, పాల్గొన్నారు.

# మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితాపై సమావేశం

## అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

ఓటరు ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో చనిపోయిన వారి ఓట్లు తొలగించాలని కోరారు. కుటుంబ సభ్యులందరికీ ఓట్లు ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సజావుగా నిర్వహించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సంఖ్య పెంచాలని కోరారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూఇప్పటికే అన్ని మున్సిపాలిటీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వార్డుల వారీగా ముసాయిదా ప్రకటించామన్నారు. వినతులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే మాకు అందించాలని, తొలగిస్తామని పేర్కొన్నారు. అభ్యంతరాల పరిశీలన అనంతరంతుది ఓటరు జాబితా ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లు నాగరాజు, అయాస్, సమ్మయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి..డి టి సీ. పురుషోత్తం..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని డిటిసి పురుషోత్తం అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవం 2026 సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై



అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పక సీటు బెల్టు, హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని అన్నారు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ప్రతిరోజు బయటికి వెళ్లేటప్పుడు బండి కండిషన్ చూసుకోవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు జనవరి 31 న బహుమతులను అందజేస్తామన్నారు. అందజేశారు కార్యక్రమంలో ఆర్ టి ఏ మెంబెర్ పడాల రాహుల్, డిటిఓ బి. శ్రీకాంత చక్రవర్తి, ట్రస్మా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్, ఏ యం వి ఐ లు డబ్ల్యూ. స్రవంతి, హరిత, ప్రిన్సిపాల్ లక్ష్మా రెడ్డి కరస్పాండెండ్స్ మల్లారెడ్డి, రాజశేఖర్ వాణి నికేతన్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ముల్కనూర్ లో విద్యుత్ శాఖ ప్రజా బాట

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు గ్రామంలో మంగళవారం రోజున విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమం ఏ డీ ఈ నుస్తులపూర్ ఎస్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా



వినియోగదారులతో విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తత, విద్యుత్ సమస్యలపై, విద్యుత్ వాడకం పై అవసరమగు అవగాహన కల్పించారు. అలాగే నూతనంగా ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. లైన్లలో ఉన్న చెట్లు తొలగించడం డీటీఆర్ రీ ఎర్థింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ, ఉపసర్పంచ్ వెంకటేష్ తో పాటుగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ని కలిసిన బీజేపీ శ్రేణులు...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండల శ్రేణులు మంగళవారం కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బీజేపీ నాయకులు పిస్క క్రిష్ణకిషోర్ లు కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు తో కలిసి మంత్రి కి వినతి పత్రం ఇచ్చారు.తమ ఆశ్రమం లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శ్రీరామచంద్ర ఆశ్రమం కాలనీ, అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి అశోక్, సభ్యులు శ్రీరాములు,ఆశ్రమం మేనేజర్ మాచర్ల అంజయ్య లు మంత్రి ని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, తదితరులు కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.



# కరీంనగర్ వార్త

# ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ వితరణ

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కక్కేర్ల సమ్మయ్య శోభ దంపతులు పదిహేను



రూపాయల విలువ కలిగిన ప్రింటర్ ను బహుకరించారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థుల ప్రయోజనార్థం ఈ ప్రింటర్ అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అతిథు లుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సర్పంచ్ జంగ శిరీషరమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని, ప్రతి పేద విద్యార్థి చదువు కోసం ప్రభుత్వం అన్ని రకాలైన సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడబోయిన రాజు, వార్డు సభ్యులు పెసరి రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాబాటలో విద్యుత్ వైర్లను సరిచేస్తాం

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## విద్యుత్ శాఖ సీఈ అశోక్ కుమార్

*తిమ్మాపూర్,ప్రభాత వార్త*

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా బాటలో గ్రామంలో ఉన్నటువంటి విద్యుత్ వైర్లను సరి చేస్తామని దీనికి ఆయా గ్రామాల ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ అశోక్ కుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట, తిమ్మాపూర్, గ్రామాలలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. నుస్తులాపూర్ సబ్ డివిజన్ పరిధిలోని రేణికుంట గ్రామంలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా 1!!100 కె.వి డి.టి.ఆర్ ఇంప్రూవ్ మెంట్ గా ఎస్,ఎస్. 4/100కేవి లైన్,ను క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికై వార్డులో కరెంటు సమస్యను గుర్తించి పనులు చేపడతామన్నారు. విధిదారిలో,ఇండ్ల మధ్యలో ఉన్న కరెంటు స్తంభాలను మార్చాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా వీధి దీపాల కోసం థర్డ్ వైర్ లేని దగ్గర థర్డ్ వైర్ వేయించాలని ఏఈ,ని గ్రామస్తులు కోరారు. స్పందించిన ఆయన త్వరితగతిన పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,తాజా మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఏఈ కాశింపషా,లైన్ ఇన్స్పెక్టర్ జుమీలాల్,ఎ.ల్.ఎం ప్రవీణ్,నరేష్,శ్రీనివాస్ రెడ్డి,రైతులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. లో వోల్టేజి సమస్యను పరిష్కరిస్తాం ప్రజా బాటలో భాగంగా తిమ్మాపూర్ గ్రామంలో గత కొన్నేళ్లుగా ఉన్నటువంటి సమస్యతో పాటు ఇంటి పైన ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి సమస్యను త్వరితగతిన పనులను పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ సిఐ అశోక్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నుంచి తిమ్మాపూర్ ఆటో స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే ఓ ఇంటి వద్ద ఉన్న ఇనుప కరెంటు పోలును పరిశీలించి పనులు చేపడతామని తెలిపారు. ఎక్కడ కూడా గ్రామస్తులకు ఇబ్బందులు రాకుండా పనులు చేసేందుకు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప పంచ్ సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు, వార్డు సభ్యులు గడ్డి రమేష్, సురేందర్ రెడ్డి, ఆంజనేయులు, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, ఎస్సీ రమేష్ బాబు,డిఈ తిరుపతి, ఆదే రాజు, ఏఈ వెంకటే రెడ్డి,లతో పాటు రైతులు గ్రామస్తులు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేదలతో.. బిజెపి నాయకులు సబ్ స్టేషన్ ముట్టడి..

**ప్రభుత్వాలు మారిన వీరిని పట్టించుకునే పాపానా పోవడం లేదు..**

**బిజెపి నాయకులు రాజు, రాజేందర్**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ఆరుగాలం కష్టించి, నిల్వనీడలేని నిరుపేదలను ప్రభుత్వాలు మారిన వారిని పట్టించుకునే వారే కరువయ్యారని, పొట్టకూటికోసం సబ్ స్టేషన్ పక్కన గుడిసెలు వేసుకున్న వారిని సైతం గుడిసెలు తీసివేయాలని పలుమార్లు అధికారులు చెప్పడంతో మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, బిజెపి జిల్లా నాయకులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లిలోని సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్‌లు మాట్లాడుతూ నిల్వనీడలేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వాలు మారిన వారిని ఆదుకునేవారు లేరని, కేసిఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూంలు కట్టిన పంపిణీ చేయలేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబుల్ బెడ్‌రూంలను నిరుపేదలకు పంపిణీ చేయకుండా రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తుందన్నారు. ఇలాంటి నిరుపేదలకు ధర్మారంలో కట్టిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేసారు. ఓట్లు రాగానే నిరుపేదలకు ఇళ్ల ఆశచూపి ఓట్లు దండుకోవడం కాదని, వారిని ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల కిందట డబుల్ బెడ్‌రూం అర్హుల జాబితా ప్రకటన చేసి, ఇప్పుడు కుల ధృవీకరణ పత్రాలు కావాలని కాలయాపన చేస్తుందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలకు ముందే నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలని, లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో నిరుపేదలను కట్టిన డబుల్ బెడ్‌రూంలో ఉంచుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాజేష్‌ఠాకూర్, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, రాకేష్‌ఠాకూర్, బల్సూకూరి రాజేష్, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, ఇల్లందల శ్రీనివాస్, విజిగిరి రవి, అవాంచ వెంకటేష్, ఎమనగండ్ల రామస్వామి, వెంకటేష్, రాజు, విజయ్, పర్శురాంలతో పాటు పలువురు నిరుపేదలు పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో.. దూకుడు పెంచిన కాంగ్రెస్..

**రెండు మున్సిపాలిటీలపై జెండా ఎగురవేస్తాం.. ఓడితల ప్రణవ్**

**వడివడిగా రెండుచోట్ల అంతర్గత సమావేశాలు..**

**అశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఇటీవల గ్రామపంచాయితీ ఎన్నికలు ముగియడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్‌లలో ఫిబ్రవరి రెండో వారం లోపు ఎన్నికలు నిర్వహించడానికి లోలోపల సమాయత్తం అవుతుండడంతో ఒక్కసారిగా రాష్ట్ర వ్యాప్తంగా చలితీవ్రతను లెక్కచేయకుండా పట్టణాలలో రాజకీయ వేడి కుంపటిలా రగులుకుంటుంది. ఎక్కడ చూసిన అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బిజెపి ఇతర రాజకీయ పార్టీలు ఎవరి స్థాయిలో వారు రాజకీయ అంతర్గతంగా లోలోపల పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను ఏవిధంగానైన కైవసం చేసుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే దూకుడు పెంచడంతో రాజకీయ వేడి సెగలు కక్కుతుంది. గత ఏడు సంవత్సరాల క్రితం అప్పటి మున్సిపాలిటీలో గెలుపొందిన.. రెండోవ స్థానం పొందిన అభ్యర్ధులను పరిగణలోకి తీసుకుని కసరత్తును కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ తీవ్రస్థాయిలో కఠినం చేసారు. నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలో 2014 నుండి 2026 వరకు కాంగ్రెస్ పార్టీని పట్టుకుని ఉన్న గీతదాటని నేతల లిస్టు ఒకటి, రాజకీయ ఎత్తుగడలలో భాగంగా జంప్ జలానీలుగా మారిన వారి లిస్టు ఒకటి అన్నింటిని క్రోడికరించుకుని రెండు మున్సిపాలిటీలలోని 60వార్డులలో ప్రజల మనోవిష్టాలను పరిగణలోకి తీసుకుంటూ నాలుగు అంచెల వ్యవస్థలో అభ్యర్ధుల ఎంపిక కోసం రాష్ట్ర అధిష్టానం అదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తెల్లవారు నుండే కసరత్తు ప్రారంభించారు. ఆ దిశంలో భాగంగానే మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ హాల్‌లో రెండు పట్టణ కేంద్రాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ క్రీయశీలక నేతలు, ద్వితీయశ్రేణి నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులతో రెండు పట్టణాలలో మూడేసి గంటల చొప్పున ఆరు గంటల పాటు అభ్యర్ధుల ఎంపికపై రాజకీయ ఎత్తుగడలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఓడితల ప్రణవ్ దిశ, నిర్ధేశం చేసారు. ఈ రెండు పట్టణాలలో అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కాలంలోనే నిధులు మంజూరు చేయడం జరిగిందని, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరుసలో నిలిచిందని ఓడితల ప్రణవ్ కాంగ్రెస్ శ్రేణులకు గుర్తు చేసారు. ఈ రెండు సమీక్ష సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనుసరించవల్సిన వ్యూహాలు, ప్రతివ్యూహాలపై వ్యూహాత్మకంగా ప్రణవ్ దిశ, నిర్ధేశం చేసారు. ఈ రెండు మున్సిపాలిటీలను మేజర్ నగరపంచాయితీ స్థాయి నుండి మున్సిపాలిటీగా అంచలంచెలుగా ఎదిగాయని, వార్డులలో నెలకొన్ని సమస్యలపై గతంలోనే ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయని, ఆ సమస్యల పరిష్కారానికి ఎన్‌డిఎఫ్ నిధులు వెచ్చించి, రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ఒక్కొక్క మున్సిపాలిటీకి 15కోట్ల రూపాయల చొప్పున 30కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని ప్రణవ్ అన్నారు. రెండు పట్టణాలలోని మున్సిపాలిటీల పరిధిలో ఇప్పటికే మాస్టర్ ప్లాన్ రూపొందించామని ఓడితల ప్రణవ్ వెల్లడించారు. దీంతో పాటు జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులకు 15లక్షల చొప్పున 30లక్షల రూపాయలు రెండు ఆసుపత్రులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, పనులు శరవేగంగా జరిగాయని ఓడితల ప్రణవ్ అన్నారు. మున్సిపాలిటీలలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన నిధులు, అభివృద్ధి జరిగిన పనులు, జరుగుతున్న పనులను పట్టణాలలో ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నేతలకు ఓడితల ప్రణవ్ పిలుపునిచ్చారు.

**బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఆర్భాటం ఎక్కువ.. అభివృద్ధి తక్కువ.. ప్రణవ్ ఆగ్రహం**

జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో ప్రజాసమస్యలపై అవగాహనలేని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కొంత కాలంగా అంతుపొంతులేని ఆర్భాటాలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని, ఆ రెండు పార్టీలకు ఆర్భాటం ఎక్కువ అని, అభివృద్ధి చేయడం తక్కువ అని కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్ ఎద్దేవ చేసారు. వచ్చే మున్సిపల్ ఎన్నికలలో ఈ రెండు పార్టీలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలని ఓడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. నిన్న, మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కనీసం సభ మర్యాదలు పాటించని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీరు అలా ఉంటే.. ఇక్కడ రెండు మున్సిపాలిటీలలో ఆయన అభ్యర్ధులు ఏం మర్యాద పాటిస్తారని ఓడితల ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు..? ఎంపిలు, స్థానిక ఎమ్మెల్యే చీకటి ఒప్పందాలలో శతవిధాల ప్రయత్నాలు చేసిన గ్రామపంచాయితీ ఎన్నికలలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందిబి కొనసాగించిందని రేపు మున్సిపాలిటీలలో అదే అనవాయితీ కొనసాగుతుందని రెండు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఓడితల ప్రణవ్ సమావేశాల్లో తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకెళ్లాలని, ప్రజల సాధక, బాధకాలను పట్టించుకోవాలని వార్డులలో ప్రజ సమస్యలను గుర్తించి, వార్డు వారిగా సమగ్ర మ్యానిఫెస్టోలు ఏర్పాటు చేసుకోవాలని నేతలకు ఓడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, మాజీ జెడ్పిటిసి తోట రాజేంద్రప్రసాద్, మార్కెట్ చైర్మన్ గూడురు రాజేశ్వరి స్వామిరెడ్డి దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి కిరణ్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, సాయిని రవి, తాళ్లపెల్లి రమేష్, మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, యండి సలీం, కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు వేముల పుష్పలత, పుల్లరాధ, జమ్మికుంట మండల అధ్యక్షులు తోట స్వప్న, పూదరి రేణుక, పిడుగు భాగ్య, మహ్మద్ సజ్జులతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు పలువురు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో.. రేపే.. సహస్ర దీపాలంకరణ.. ఉంజలసేవ..

**ముస్తాబైన సకాల ఏర్పాట్లు.. తరలవస్తున్న భక్తజనం..;;**

**చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కలియుగ ప్రత్యేక్ష దైవంగా ఈ భూ ప్రపంచంపై సర్వకోటికి దర్శనమిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రినగర్‌లో ధనుర్మాస మహోత్సవాలను



పురస్కరించుకుని ఈ నెల 8 గురువారం ఉదయం 4.30 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం తీరులో ఏర్పాట్లు చేసిన సహస్ర దీపాలంకరణ ఉంజలసేవ కార్యక్రమాన్ని ఆలయ పాలకవర్గం భక్తుల సహకారంతో మొట్టమొదటిసారిగా అత్యంత భక్తశ్రద్దలతో నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా వెల్లడించారు. ఈ ధనుర్మాస పర్వదినాల సందర్భంగా జమ్మికుంట పట్టణంతో పాటు ఇప్పటికే పరిసర ప్రాంతాల నుండి వందల సంఖ్యలో వెంకటేశ్వరస్వామి వారి భక్తులు తిరుప్పావై గోదాదేవి పాసురాలను గత 28రోజులుగా ఆలపిస్తున్నారు. ఇత్తడి లోహంతో తయారుచేసిన సహస్ర దీపాలంకరణ సెట్టును ఆలయ పాలకవర్గం భక్తుల సహకారంతో కొనుగోలు చేసి ఆలయంలో నిర్వహించబోతున్నది. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని స్వయంగా వారి చేతుల మీదుగా వారే దీపాలను వెలిగించాలని ఆలయ కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. సకాల విధాలైన ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేసింది.

## హుజూరాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా పత్తి అనిత ఎన్నిక

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షురాలిగా వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ పత్తి అనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన మండల సర్పంచుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఎన్నికైన పలువురు సర్పంచులు ఈ సమావేశానికి హాజరై, అనితను తమ ఫోరం అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు.

**-- అభివృద్ధే లక్ష్యం.... పత్తి అనిత**

ఈ సందర్భంగా అధ్యక్షురాలు పత్తి అనిత మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన తోటి సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు, గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వంతడుపుల కస్తూరి, కొడిగూటి ప్రవీణ్, ఇమ్మడి దయాకర్, కుంట అరుణ, కలువల సంపత్, వి. విజయ మాధవి, సుమలత, పెరుమాళ్ళ హైమ పాల్గొన్నారు.



# ఆల్ ఫోర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలతో పాటు స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సరికొత్త ముగ్గులు, భోగి పళ్ళు, మంగళ గౌరీ వ్రతం వంటి ఘట్టాలతో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలలో సంక్రాంతి పండుగ విశిష్టమైన ప్రాధాన్యత ఉందని , ఈ పండుగ సందర్భంగా ఆకాశమే హద్దుగా పతంగులు, మహిళల ముగ్గులు, పిండివంటలతో



సంక్రాంతి సంబరాలను ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకుంటారని అన్నారు, రైతులు ,మహిళలు విశిష్టంగా ఆదరించే ఈ పండుగ ను పాఠశాల విద్యార్థులు ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకోవడం పట్ల ఆయన విద్యార్థులను అభినందించారు, కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు



,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు,

# చొప్పదండి వార్త



## ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా కో ఆర్డినేషన్ కమిటీకన్వీనర్ గా మహంకాళి రాజన్న

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా ఓసి జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీని ఓసి జేఏసీ సామాజిక సమాఖ్య సంఘాల జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి నియామకం చేశారు.కో ఆర్డినేషన్ కమిటీ జగిత్యాల జిల్లా కన్వీనర్ గా మహంకాళి రాజన్న, జిల్లా కో కన్వీనర్లుగా వెలమ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య సంఘాల జిల్లా అధ్యక్షులైన అయిల్నేని సాగర్ రావు, కొప్పెర వెంకట్ రెడ్డి, మోతే ఉమాపతి శర్మ, మైలారపు లింబాద్రిలను నియమించినట్లు కిషన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే జిల్లా కో కన్వీనర్లుగా సిరిసిల్ల శ్రీనివాస్,గడ్డం భాస్కర్ రెడ్డి, చీటి శిరీషా రావు,సిరిసిల్ల రాజేందర్ శర్మ, పుల్లూరి సత్యనారాయణ, దన్నపనేని వేణుగోపాల్ రావు, దేవరశెట్టి జనార్దన్, మండల గోపాల్ రెడ్డి,ఊటూరి నవీన్, బోయినిపెల్లి శ్రీధర్ రావు,బండారి చంద్రశేఖర్, ఇమ్మనేని ప్రశాంత్ రావు,అయిల్నేని వెంకటేశ్వర్ రావు, నమిలకొండ సాకేత, అయిల్నేని స్వప్న, నాగిశెట్టి అపర్ణ, ఊటూరి హరిత,నాగిరెడ్డి రజిత తదితరులను నియమించినట్లు ఆయన తెలిపారు.ఓసిల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఈ కమిటీ ఓసి బంధువులందరిని సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని కిషన్ రెడ్డి సూచించారు.ఈనెల 11 వరంగల్ లో ఓసిల సింహ గర్జన పేరిట నిర్వహించనున్న బహిరంగ సభకు జగిత్యాల జిల్లానుండి పెద్ద సంఖ్యలో ఓసిలు హాజరు కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## టి.ఆర్.పి జిల్లా యూత్ అధ్యక్షుడు తిరుపతి కి పూసల సంఘం సన్మానం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా టి.ఆర్.పి యూత్ అధ్యక్షుడు గుడ్ల తిరుపతి ని పూసల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పూసల కుల సామాజిక వర్గానికి టి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ పదవి ఇచ్చినందుకు మా కుల సామాజిక వర్గం తరపున మల్లనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో పని చేస్తూ రాబోయే ఎన్నికల్లో విజయకేతనం ఎగరేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.పి జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న, టౌన్ అధ్యక్షుడు కోలగని శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఉపాధ్యక్షుడు పన్నీరు సతీష్, పన్నీర్ వేణు, మధ్యవెని మురళి, శేని కిషన్, గుడ్ల నడిపి వెంకటి, గుడ్ల చిన్న వెంకటి, గుడ్ల ప్రకాష్, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిలమ్మకు అక్షర మాల కార్యక్రమం నిర్వహణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

స్వయం సహాయక మహిళా సంఘం సభ్యులకు చదవడం, వ్రాయడం నేర్చుకొనుటకు రూపొందించిన "అమ్మకు అక్షర మాల" కార్యక్రమం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ) ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల పట్టణములో నిర్వహించడం జరిగింది. కార్యక్రమములో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘము సభ్యులందరు తప్పనిసరిగా వ్రాయడం, చదువడం నేర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, డి ఎం సి సునీత,టీఎంసీ రజిత,సి వోలు రాధా గంగారాని శరణ్య సి ఆర్ పి లు మాధవి లత స్రవంతి జగిత్యాల పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగలక్ష్మి ,, పట్టణంలోని మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.




## ఏపీపీగా దూడం వెంకటసాంబమూర్తి నియామకం

పెద్దపెల్లి ప్రభాతవార్త



సీనియర్ సివిల్ జడ్జి మరియు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా సీనియర్ న్యాయవాది దూడం వెంకట సాంబమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం తరుపున పోలీస్ క్రిమినల్ కేసుల్లో వాదనలు వినిపించనున్నారు. ప్రభుత్వ ప్రయోజనాల పరిరక్షణకు అనుగుణంగా న్యాయపరమైన వ్యవహారాల్లో తగిన చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు, గోపగాని సారయ్య గౌడ్, నూగిళ్ళ మల్లయ్య, పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, బార్ సీనియర్ మరియు తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమం

బీర్ పూర్ ప్రభాత వార్త.




జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమిని మండల ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మరియు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని వాటి యొక్క ప్రయత్నాల గురించి వివరించినట్టు తెలిపారు. అధిక భారం ఉన్న ట్రాన్స్ఫార్మర్లు ఉన్నచో వాటి స్థానంలో అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తామని రైతులకు తెలియజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డి ఈ టెక్నికల్ అంజయ్య, డి ఈ ఆపరేషనల్ గంగారం, జగిత్యాల మరియు మండల ఏఈ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ రాకేష్,, వివిధ గ్రామాల లైన్మెన్లు సతీష్, రాజు గ్రామ సర్పంచ్ హరీష్ , మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

భూపాలపల్లి టౌన్, జనవరి 06, ప్రభాత వార్త :

హైదరాబాద్ నుండి కాటారం కు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వృద్ధురాలు తన రెండు బ్యాగులు మర్చిపోయి మార్గ మధ్యలో దిగింది.. ఆ బ్యాగులను గుర్తించిన ఆర్టీసీ సిబ్బంది ఆ మహిళ సంబంధికులకు తెలియజేసి ఆర్టిసి డిపో ఆవరణలో కానిస్టేబుల్ రజనీకాంత్ వృద్ధురాలికి రెండు బ్యాగులు అందజేశారు.. ఆ బ్యాగులో ఆమెకు సంబంధించిన 25 గ్రాముల బంగారం, వెండి పట్టగొలుసులు, 6000 రూపాయలు నగదు వున్న బ్యాగులను అందజేశారు.. వృద్ధురాలు ఆర్టీసీ సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..

## రోడ్డు భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రోడ్డు భద్రత నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షి త ప్రయాణం చేయాలని జిల్లా రవాణా అధికారి రంగా రావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా వడ్కాపూర్ జడ్పిహెచ్ఎస్, జూలపల్లిలోని జుపిటర్ హైస్కూల్, సుల్తానాబాద్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్, బేగంపేటలోని జడ్పిహెచ్ఎస్, ధర్మారంలోని సాయి మణికంఠ హైస్కూల్, టిజి మోడల్ స్కూల్, ముత్తారం జడ్పిహెచ్ఎస్, అంతర్గాంలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పెద్దపల్లిలోని నోబుల్ స్కూల్లో రహదారి భద్రత అవగాహనపై వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## సింగరేణి ఆర్జీ 2లో సిఎంపిఎఫ్ కమిషనర్ భేటీ

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో కోల్మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) కమిషనర్ గోవర్ధన్ సంక్షేమా ధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ క్లెయిమ్స్ పరిష్కారం, సవరించిన పెన్షన్ వివరాలు, కొత్త సిఎంపిఎఫ్ నెంబర్ల కేటాయింపు, కాంట్రాక్టు ఉద్యోగుల యొక్క సి కేర్స్ పోర్టల్లో డేటా ఎంట్రీ గురించి మాట్లాడి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది రాఘవేంద్ర రెడ్డి, వరప్రసాద్, అనిత, భారతి, సింగరేణి అధికారులు ఆర్జీ 2 డివైపిఎం వంశీధర్, సంక్షేమాధికారులు సాయికృష్ణ, అజీజ్, నరేష్ తదితరులున్నారు.

# సంచార జాతి కులాల పట్ల తరతరాలుగా వివక్షత

## - వేములవాడలో సంచార జాతుల సమ్మేళనం

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని పద్మావతి కల్యాణ మండపంలో 14 సంచార జాతి కులాల కుటుంబాల సమ్మేళనం సామాజిక సమర సత వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత సమరసతా కళా విభాగం కన్వీనర్ మాట్లాడుతూ దేశంలో అత్యంత నిరుపేదలు, రాజ్యాంగ ఫలాలు అందకుండా నిర్లక్ష్యం చేయబడిన సంచార జాతి కులాల పట్ల తరతరాలుగా వివక్షత కొనసాగుతుందని అన్నారు. తెలంగాణలో సంచార జాతి ప్రజల మధ్య సమరసతా వేదిక సర్వే నిర్వహించి వారి సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తుందన్నారు. సంచార జాతి పిల్లలకు హైదరాబాద్‌లో ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ సురేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లల్ని చదివించాలని, బిక్షాటన మానేయ్యాలని, స్వాభిమానంగా బతకాలన్నారు. రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ సంచార జాతి కుటుంబాల్లో సరైన జీవన వికాసం



పెంపొందించుకుంటారని చెప్పారు. సంచార జాతులకు నిజమైన రిజర్వేషన్లు ప్రతీక ఆర్థిక బడ్జెట్ రాష్ట్రం కేటాయించాలన్నారు. అనంతరం 200 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ బాబు, కొల్లూరి రామారావు, బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, రాష్ట్ర నాయకులు గోపు బాలరాజు, సంతోష్ కుమార్, సామాజిక సమరసత కార్యకర్తలున్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన..

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ

ప్రభాతవార్త కోనరావుపేట:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థఆధ్వర్యంలోమంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి, డి ఎల్ ఎస్ ఏ పి.లక్ష్మణాచారి సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా సిరి సిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు చట్టాలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు చట్టాలు, పిల్లల హక్కులు, బాలపర్యవేక్షణ, బాల్య వివాహాలు, బాలల హక్కుల రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం గాలి పటాలకు




ఉపయోగించే చైనా మాంజాపై నిషేధం విధించిందని, కాటన్ దారాలు మాత్రమే వాడాలని అన్నారు. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, కుంట శ్రీనివాస్, తవుటు మధు, పాఠశాల హెచ్ఎం ఆడెపు రాజేశం, ఉపాధ్యా యులు, న్యాయ సేవాధికార సిబ్బంది పాల్గొన్నారు . అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు రహదారి భద్రత కార్యాచరణ-2026పై రూపొందించిన వాల్ పోస్టర్లను కొనరావుపేట బస్ స్టాండ్ ఆవరణలో ఆవిష్కరించారు.

## బండపల్లిలో గడ్డం తిరుపతిరెడ్డి వర్ధంతి వేడుకలు

చందుర్తి 6 ప్రభాతవార్త:



ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు గడ్డం తిరుపతిరెడ్డి 17 వ వర్ధంతి వేడుకలను మంగళ వారం బండపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆయన స్మారక స్తూపం వద్ద చేరుకొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో బద్దం ఎల్లారెడ్డి,చెన్నమనేని రాజేశ్వరరావు తో కలిసి నిజం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని వారి సేవలను కొనియాడారు.భూమి కోసం భుక్తి కోసం అనే నినాదంతో పేద ప్రజలకు భూ పంపిణీకి శ్రీకారం చుట్టారని నేటితరం నేతలకు తిరుపతి రెడ్డి ఓ ఆదర్శప్రాయంగా అభివర్ణించారు. తిరుపతి రెడ్డి ఆశయసాధనకు ప్రతి ఒక్కరుకు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి కూతుళ్లు బద్దం సునంద, గుర్రం సరోజన, అల్లుడు బద్ద మల్లారెడ్డి కుటుంబ సభ్యులు సింగిరెడ్డి లత, రాజేందర్ రెడ్డి నాయకులు గడ్డం దామోదర్ రెడ్డి, బుర్ర వెంకట గౌడ్, మల్యాల నర్సయ్య, పందిరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూణే శిక్షణ తరగతులకు చందుర్తి సర్పంచ్

చందుర్తి ప్రభాతవార్త:



మహారాష్ట్రలోని పూణే లో జరిగే సర్పంచ్ ల శిక్షణ తరగతులకు చందుర్తి సర్పంచ్ పులి సత్యంకు ఆహ్వానం అందింది, ఈనెల 8,9వ తేదీల్లో పూణే యశోదలో జరిగే శిక్షణ తరగతులకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఒక సర్పంచ్ ఎంపిక కాగా చందుర్తి సర్పంచి ఈ కార్యక్రమానికి ఎంపిక య్యారు. మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీ, మహిళల అవసరాలు, భద్రత, సాధికారికకు ప్రాధాన్యత నిచ్చే స్థానిక పాలక సంస్థ మహిళల భాగస్వామ్యం, సేవలు, హింస లేని వాతావరణం కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ అంశాన్ని ప్రోత్సహించడానికి మాడల్ మహిళా స్నేహ పూర్వక గ్రామ పంచాయతీ అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది, ఈ శిక్షణ తరగతులకు చందుర్తి సర్పంచ్ ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కోనరావుపేట మార్కెట్ కమిటీ నిధులు మంజూరు

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి 51.55 లక్షలు మంజూరు అయినట్లు కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ప్రహరీ తోపాటు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకి కృషిచేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,మంత్రి తుమ్మలనాగేశ్వరరావుకు మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## టెట్ రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి

**చందుర్తి-ప్రభాతవార్త:** ఉపాధ్యాయ అర్హత పరీక్షతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని డిటిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి అన్నారు. డిటిఎఫ్ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గుడిమల్ల సురేష్ ప్రధాన కార్యదర్శి మెట్ట మహేష్ డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో డిటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యాధికారి వినయ్ కుమార్ మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై మర్రిగడ్డలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి డిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్లు, ఆనంద రెడ్డి, ఉమారాణి హాజరుయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) తో చాలా ఆందోళన చెందుతున్నారన్నారు. 2010 సంవత్సరం కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహా యింపు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డిటి ఎఫ్ సీనియర్ బాధ్యులు జలంధర్ రెడ్డి, రఘుపతిరావు, శ్రీనివాస్ యాదవ్, శంకర్ జనార్ధన్, మహేష్, ముఖేష్, శ్రీనివాస్, వేణు, గంగ నర్సయ్య, కనకయ్య, సావిత్రి, భార్గవి, జ్యోతి రాణి, సరోజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## నూతన అగ్నిమాపక కేంద్రాలు మంజూరు చేయాలి

### -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో ఇప్పటికే అగ్నిమాపక కేంద్రం కోసం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిపాదనలు చేశారు.వేములవాడ నియోజకవర్గంలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రుద్రంగి మండల కేంద్రంలో నూతన అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలంగాణ శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు.నూతన అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రశ్నపై సభలో మాట్లాడిన ఎమ్మెల్యే. వేములవాడ నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో విస్తరించి ఉందని తెలిపారు. ప్రస్తుతం వేములవాడలో మాత్రమే అగ్నిమాపక కేంద్రం ఉండగా రుద్రంగి మండలం వేములవాడకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పాటు కోరుట్లకు మరో 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున మధ్య ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయం అందడంలో ఆలస్యం జరుగుతున్నదని సభ దృష్టికి తీసుకువచ్చారు.రుద్రంగి మండల కేంద్రంలో నూతన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తే, ఆ ప్రాంతంతో పాటు మానాల, నిజామాబాద్ జిల్లాల సరిహద్దు గ్రామాలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు..రుద్రంగి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కై ఇప్పటికే ప్రభుత్వానికి దరఖాస్తు చేసి, అవసరమైన విధి విధానాలకు సంబంధించిన నివేదికలను కూడా సమర్పించినట్లు తెలిపారు. అగ్నిమాపక కేంద్రం మంజూరు చేస్తే ఆ ప్రాంత ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.ఈ నేపథ్యంలో రుద్రంగి ప్రాంతంలో నూతనంగా అగ్నిమాపక కేంద్రాలు మంజూరు చేసి ఏర్పాటు చేయాలని మంత్రివర్గ సభ్యులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## వాట్సప్ గ్రూపులలో వివాదస్పద పోస్టులు పెట్టకూడదు

### -వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకటరాజం

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



సోషల్ మీడియాలో ఏదైనా పోస్టు చేసే ముందు ఆలోచించి పోస్టు చేయాలని వేములవాడ రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్రాజం సూచించారు. మంగళవారం రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో బీఎన్ఎస్ చట్టం, ఐటీయాక్టుపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ వాట్సప్, ఫేస్ బుక్ లలో ఎవరైనా పోస్టు చేసే స్వేచ్ఛ ఉందని, కానీ ఆ పోస్టులు వివాదరహితంగా, గొడవలు, అల్లర్లకు దారితీసేలా ఉండకూడదని స్పష్టం చేశారు. రెచ్చగొట్టే సందేశాలు, తప్పుడు ప్రచారాలకు సంబంధించినవి, ఇతరులపై ఆరోపణలు చేసే పోస్టులు వాట్సప్ లలో పోస్టు చేయకూడదని గ్రామస్థులకు సూచించారు. ఇలాంటివాటిపై ఫిర్యాదులు అందితే తగిన విచారణ చేపట్టి, పోస్టులు చేసిన వారితో పాటు, వాట్సప్ గ్రూప్ అడ్మిన్ లపైనా కేసులు నమోదు చేస్తామని ఎస్ ఐ హెచ్చరించారు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ కోరారు. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తూ, ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే, అలాంటివారు ఏపార్టీ వారైనా సరే, ఎంతటివారైనా వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ ఐ పేర్కొన్నారు.

# ఆర్అండ్ఆర్ కాలనీలో మౌలిక వసతులపై కలెక్టర్ ఆగ్రహం

## ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించిన కలెక్టర్

రామగిరి, ప్రభాతవార్త:
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ లక్ష్మి నగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం కోల్ మైన్ విస్తరణకు సంబంధించి ఇటీవల నిర్వహించిన మెగా పబ్లిక్ హియరింగ్‌లో లక్ష్మినగర్ అభివృద్ధిపై తీవ్ర స్థాయిలో వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో కలెక్టర్ మంగళవారం కాలనీని సందర్శించి, పరిశీలించారు. డిసెంబర్ 19న నిర్వహించిన మెగా కోల్ మైన్ ప్రజాభిప్రాయ సేకరణలో రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు లక్ష్మి నగర్ ఆర్అండ్ఆర్ ప్లాట్లలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మైనింగ్ విస్తరణ కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన ఆర్అండ్ఆర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో కలిసి కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కలెక్టర్‌కు తమ గోడును వెల్లబుచ్చారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేనందున మురుగు నీరు ఎక్కడికక్కడ మురికి కుంటలుగా ఏర్పడడంతో అనారోగ్య సమస్యలకు దారి తీస్తోందని తెలిపారు. కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, తుమ్మ చెట్లతో కాలనీ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి పైప్లైన్ వ్యవస్థ లేక రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. లక్ష్మి నగర్ అభివృద్ధి కోసం ఇటు ప్రభుత్వానికి, అటు సింగరేణి యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు, విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడం తమను తీవ్ర నిరాశకు



గురి చేసిందని కాలనీవాసులు పేర్కొన్నారు. నిర్వాసితుల పునరావాసం అనేది కేవలం ప్లాట్లు కేటాయించడమే కాకుండా, సంపూర్ణ మౌలిక వసతులు కల్పించి గౌరవప్రదమైన జీవనానికి మార్గం సుగమం చేయాలని వారు స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన అంశాలపై సుదీర్ఘంగా విచారణ చేపట్టి, లక్ష్మి నగర్ ఆర్అండ్ఆర్ కాలనీ అభివృద్ధిలో ప్రభుత్వ శాఖలు, సింగరేణి సంస్థ సంపూర్ణ బాధ్యతతో వ్యవహరించాలని కాలనీవాసులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు. సమస్యలు పరిష్కరించకుండా మైనింగ్ విస్తరణకు అనుమతులు ఇవ్వడం అన్యాయమని, ముందుగా ఆర్అండ్ఆర్ కాలనీల అభివృద్ధి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ పర్శంది సుమన్, సింగరేణి ఎస్టేట్ మేనేజర్ కలవేన ఐలయ్య, ఎన్విరాన్‌మెంట్ ఏజీఎం పార్థిరెడ్డి రాజిరెడ్డి, సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు, వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, మనీ, సూత్రం శ్రీధర్, అల్వాల రాజయ్య, గుగ్గిళ్ళ సోమయ్య, బొజ్జపల్లి శ్రీ సాయి, వైరాగుల యాదగిరి, ఏత్తడి నరసయ్య, ఏకు రవీందర్, బండారి మల్లేష్, రామిల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## చలి తీవ్రతతో వరిలో లోపాలు

**- రైతులు వరి నారుమడి రక్షణ చర్యలు తీసుకోవాలి**

**-ముత్తారం ఎఓ అనూష**

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా వరిలో లోపాలను గుర్తించినట్లు ముత్తారం మండల వ్యవసాయాధికారిని అనూష తెలిపారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట, మైదంబండ గ్రామాల్లో వరి పొలాలను మంగళవారం సందర్శించి, పరిశీలించారు. చలి తీవ్రత కారణంగా వరి నారు సరిగా పెరగకపోవడం, ఆకులు ఎరుపు రంగులోకి మారడం, జింక్ లోపం కూడా గమనించినట్లు తెలిపారు. వీటి నివారణకు సాయంత్రం వేళ నారుమడిలో నీరు పూర్తిగా తీసి వేసి పగటి వేళ నీటిని పెట్టుకోవాలని సూచించారు. జింక్ లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడితే లీటర్ నీటిలో రెండు గ్రాముల చొప్పున జింకు సల్ఫేట్ కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా ఇనుపధాతు లోపం వల్ల లేత ఆకులు తెల్లగా మారడం గమనించినట్లైతే అన్నభేది 5గ్రాములు, నిమ్మ ఉప్పు 1గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఆమె వెంట పలువురు రైతులున్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లక్కారం సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ సర్పంచ్ అత్తె చంద్రమౌళి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో ఛాంబర్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలిసి మొక్క అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై కలెక్టర్‌కు వివరించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట

**-టిఎస్ఎన్‌పిడిసిఎల్ డిఈ ప్రభాకర్**

**-దరియాపూర్‌లో ప్రజాబాట**

ముత్తారం, ప్రభాతవార్త:




గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిఎస్ఎన్‌పిడిసిఎల్ డిఈ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని దరియాపూర్ గ్రామంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో సర్పంచ్ రావల్లి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో లూజ్ పోల్స్‌ను గుర్తించారు. మంచినీటి బావికి తాత్కాలికంగా ఉన్న విద్యుత్ సమస్యను గుర్తించి 2స్తంభాలు ఏర్పాటు చేయించి మరమ్మత్తులు చేపడుతామని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో అవసరమున్న చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఈ రాజేందర్, సబ్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ కలవేన సమ్మక్క చేరాలు, వార్డు సభ్యులు, గ్రామస్తులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఉప్పు లక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలం లోని సీతంపల్లె గ్రామానికి చెందిన జక్కుల శ్రీనివాస్‌కు కాలు ఫ్యాక్చర్ అవ్వగా ఆయనను, కలికోట కొమురమ్మ గాయపడగా ఆమెను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూక్ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు కూరకుల ఓదెలు, కన్నూరి ఓదెలు, దేవ తదితరులున్నారు.

## డిపిఓను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

రామగిరి, ప్రభాతవార్త:



జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యను కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలు దాసరి వనిత సాయి కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిపిఓకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం గ్రామ సమస్యలపై డిపిఓకు సర్పంచ్ విన్నవించారు.

## నిధులను కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ద్వారా రామగిరి మండలం చందనాపూర్‌లో అభివృద్ధి పనులకు సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కలెక్టర్ కోయ శ్రీహర్షకు సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం చందనాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు సర్పంచ్ వినతి అందజేశారు. సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా సిసి రోడ్లు, సోలార్ లైట్లు, విద్యుత్ దీపాలు, మహిళా స్వశక్తి భవనం, రైతుల అవసరాల నిమిత్తం గోదాం నిర్మాణంకు నిధులు మంజూరు చేయించాలని, గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయించేలా సింగరేణి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు.

## తెలంగాణ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.అనిల్ కుమార్, ప్రసాద్

ముత్తారం, ప్రభాతవార్త:





తెలంగాణ టీచర్స్ యూనియన్ (టిటియు) ముత్తారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.అనిల్ కుమార్ (కాజీపల్లి ప్రాథమిక పాఠశాల), ఫిలిప్ ప్రసాద్ (సీతంపేట ప్రాథమికోన్నత పాఠశాల), ఉపాధ్యక్షులుగా తిరుపతి (జిల్లెల్లపల్లి ప్రాథమిక పాఠశాల), మహిళా ఉపాధ్యక్షురాలిగా ప్రియాంక నియమితులయ్యారు. ఈ మేరకు వారిని నియమిస్తూ యూనియన్ జిల్లా అధ్యక్షులు కుల్ల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్సూర్ మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా తమను నియమించినందుకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కుల్ల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్సూర్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని, ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళం బలంగా వినిపించే విధంగా తెలంగాణ టీచర్స్ యూనియన్‌తో ముందుకు నడుస్తామన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## బిఎన్‌కెఎస్ఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**ముత్తారం, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లా భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (ట్రేడ్ యూనియన్) రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిరున హరి రాజు ఆధ్వర్యంలో మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఎఎల్ఓ) రవీందర్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఎఎల్ఓ రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను వివరిస్తూ కార్మికులందరూ వినియోగించుకోవాలని అన్నారు. కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డు పొందుండాలని, లేబర్ కార్డు ఉండి గడువు ముగిస్తే తప్పకుండా రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి ఇటిక్యాల సుధాకర్, జిల్లా కమిటీ మెంబర్ రాచర్ల చంద్రమౌళి, మంథని మండల అధ్యక్షులు చింతకింది శంకర్, ఆఫీస్ అసిస్టెంట్ రాములు తదితరులున్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని లోత్తునూరు, నందిపల్లి గ్రామలలో ఏడిఈ వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ సమస్యలనుక్షేత్ర స్థాయిలో సమస్యలను పరిశీలించి అధికారులు తగు చర్యలు తీసుకుంటారని ఏడిఈ వరుణ్ కుమార్ తెలిపారు. ప్రతి మంగళ ,గురు ,శని వారాలలో సెక్షన్ లోని ఒక గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం ఉంటుందనీ తెలిపారు.గ్రామ ప్రజలు,ప్రజా ప్రతినిధులు తమ సమస్యలు అధికారుల దృష్టి కి తీసుకు రావలని సమస్యలు పరిశీలించిన అధికారులు తక్షణమే పరిష్కరిస్తామని ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న మని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ ,సర్పంచ్ ఈర్నలా విజయ రాజేశ్వర్,ఉప సర్పంచ్లు ఒరగంటి మల్లేష్, ఎక్కాల దేవి గంగన్న,సబ్ ఇంజనీర్ మహేష్, లైన్ మెన్ శ్రీధర్, అసిస్టెంట్ లైన్ మెన్ రమేశ్ ,సబ్ ఇంజనీరింగ్ ప్రవీణ్ విద్యుత్ సిబ్బంది ఏడుకొండలు,తిరుపతి,మారుతి,పంచాయతీ మణికంత, మహేష్ వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భీమరాజు పల్లి లో సర్పంచ్.. ఉప సర్పంచ్ లకు సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం భీమ్ రాజు పల్లి గ్రామంలో ఇటీవల ఎన్నికల్లో గెలిచిన గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత, ఉప సర్పంచ్ బొమ్మెన రాజమ్మ ను మంగళవారం ఆది జాంబవ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రముఖ డాక్టర్ వెల్దుర్తి లక్షి ్మ నారాయణ సన్మానించారు. వారు మాట్లాడుతూ ఈ సృష్టిలో ఆదిగా ఉద్భవించి, సృష్టి నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించి అన్ని అవసరమున్న యుగంలో దర్శనమిచ్చిన దేవాది దేవుడు ఆది జాంబవ నేటి తరానికి ఆయన మార్గదర్శకత్వం అవసరమని వెల్దుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. సనాతన ధర్మం భవ్యషత్ తరాలకు చాటి చెప్పాలని, ఆది జాంబవ చరిత్ర తెలియజేయాలని సూచించారు. మాదిగలను అన్యమతం వైపు నడిచేలా చేస్తున్నారని.. వాటిని నిర్మూలించేందుకు సనాతన ధర్మం వైపు నడిచేలా తన వంతు కృషి చేస్తున్నానని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ధర్మ జాగరణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త కొనరావుపేట



టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్‌ను మంగళవారం విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి మురళీ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ. ప్రభత్వ పాఠశాలలాబలోపేతానికి ,విద్యార్థలకు నాణ్యమైన బోధన్ అందించేందకు ఉపాధ్యాయులు అంకిత భావం తో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లను విడుదల చేసి ,పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని ,ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని,సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు,మండల అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు గాలిపెల్లి సంతోష్, కాశెట్టి యుగేందర్ పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





రెండు గ్రామాల్లో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసినట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కర్ బాలాజీ తెలిపారు. మంగళవారం మండలంలోని మరిమడ్ల మంగళవారం మండలంలోని మరిమడ్ల, వట్టిమల్ల గ్రామాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకొని "మోదీ కానుకగా " సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుద్దాల పాఠశాలలో చదువుకున్న విద్యార్థి సాయి కృష్ణ పరీక్ష పే చర్చ కార్యక్రమం లో పాల్గొని, మన తెలంగాణ లో మన కోనరావుపేటకు పేరును తెచ్చి నా ఘనత సాధించాడని అన్నారు. 10వ తరగతి పిల్లలకు పరీక్ష ఫీజు లు కూడా చెల్లిచన విషయం మీకు తెలిసిందన్నారు. పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించాల న్నారు.ఎంఈఓ మురళినయక్,అమ్మ ఆదర్శ పాఠశాల, అధ్యక్షురాలు, అజ్మీర్ తండా సర్పంచ్ జయరాం,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, మర్తనపేట మాజీ సర్పంచ్ జవాజి తిరుపతి గౌడ్,డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం,బీజేపీ ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్,బీజేపీ ఉప అధ్యక్షులు చీకట్ మధు,ఎడ్ల సుధాకర్, చింతల పరుశురాం, వేల్పుల తిరుపతి, మల్లవేణి విజయ్,దుర్గం తిరుపతి,యశోద రాజు , వేల్పుల మైపాల్, శంకర్, దూర్ల శంకర్, అసరి అరుణ్ బంట్ నవీన్ లు ఉన్నారు.

## మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇటీవల జరిగిన పట్టణ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను కలిసి మొక్కను అందించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా అని సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను పత్రికల ద్వారా తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్,కోశాధికారి బోయిని పల్లి శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు,కట్కూరి సంతోష్ కుమార్, ఎండి సాబేర్ అలీ, డిండిగాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## బుగ్గారం మండల కేంద్రంలో 26వ ఇందిరమ్మ ఇళ్లు స్లాబ్ పూర్తి

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలం కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష ్మణ్ కుమార్ సహకారంతో మంజూరైన 40 ఇందిరమ్మ ఇండ్ల లో మంగళవారం రోజున 26వ ఇళ్లు కు స్లాబ్ పోయడం జరిగింది ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నర్సా గౌడ్, పెద్దన వేణి శంకర్, రాజన్న, లింగన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘ భవనాలకు రూ.50 లక్షలు నిధులు మంజూరు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలోని వివిధ కులాల సంఘ భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ రూ.50 లక్షల నిధులను మంజూరు చేశారు. ఐదు కుల సంఘాలకు ఒక్కొక్క భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులను మంజూరు చేశారు. స్వర్ణకార సంఘం భవనానికి రూ.10 లక్షలు అలాగే, పాత హరిజనవాడలోని అంబేద్కర్ భవనానికి,పద్మశాలి సేవా సంఘం భవనానికి, మున్నూరు కాపు సంఘం భవనానికి, బ్రాహ్మణ కర్మ గదుల నిర్మాణానికి నిధులను మంజూరు చేశారు. కాగా ఆయా కుల సంఘాల నాయకులు మంత్రి లక్ష ్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త:



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన గణపతి ఆలయంలో మంగళవారం అర్చకులు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించిన అనంతరం, హారతి,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

- పైసలతో ప్రజలను ప్రలోభాలకు గురిచేసేదే దుద్దిళ్ల కుటుంబం
- బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- ముత్తారంలో కార్యకర్తల సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త:





ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా, ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచేలా ప్రజల్లో బిఆర్ఎస్ శ్రేణులు చైతన్యం తీసుకు రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. ముత్తారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మి గార్డెన్స్‌లో మంగళవారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని మాట్లాడారు. గతంలో మనం పని చేయకనో సేవ చేయకనో ఓడిపోలేదని, బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందా అని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆలోచనకు వచ్చారని అన్నారు. కేవలం మాయమాటలు, అబద్దాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ప్రజలు ప్రస్తుతం గ్రహిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల గడుస్తున్నా నయా పైసా పని చేయలేదని విమర్శించారు. మంథనిలో గెలుపుకోసం ప్రజలను డబ్బులతో ప్రలోభాలకు గురి చేసిందే దుద్దిళ్ల కుటుంబమని విమర్శించారు. ఎల్లప్పుడూ డబ్బుతోనే గెలుస్తామనుకోవడం అవివేకమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి సర్పంచ్ ఎన్నికల వరకు పైసలతో ప్రలోభాలకు గురి చేశారని, రాబోయే ఎన్నికల్లో ఇంకా ఎంత ఖర్చు చేస్తారో ఊహించుకోవాలన్నారు. చైతన్యవంతులైన మంథని నియోజక వర్గం, ముత్తారం మండలం ప్రజలు గ్రామాల్లో బిఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించుకున్నారని, మరికొన్ని చోట్ల ఒకటి, రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. ఇప్పటికి అనేకగ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లే పూరిగుడిసెల్లో ఉంటున్నారంటే దుదిళ్ల శ్రీధర్ ముందు చూపులేమితనానికి నిదర్శనమని అన్నారు. ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి పట్టుకోమని, బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో కష్ట పడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్‌లో మంచి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేగాకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికలు జరిగినప్పుడు బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపిలు జక్కుల ముత్తయ్య పటేల్, అత్తె చంద్రమోళి, మాజీ వైస్ ఎంపిపి, ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, నాయకులు మధూకర్, శ్రీనివాస్, సతీష్, బండారి సుధాకర్, కన్నూరి ఓదెలు, కూరాకుల ఓదెలు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఓడేడు సర్పంచ్ పోతిపెద్ది కవిత, సర్పంచ్‌లు నక్క రాజేశ్వరీ, నాయకులు నాంసాని సమ్మయ్య, మాజీ ఎంపిటిసి అల్లం తిరుపతి, పప్పు స్వరూప చంద్రమోళి తదితరులున్నారు.

# కొండగట్టు అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

- వందలాది వాహనాలతో వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్
- భక్తుల రద్దీతో నెమ్మదిగా స్వామివారి దర్శనం

మల్యాల/ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి మంగళవారం పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ ,కరీంనగర్ ఉమ్మడి జిల్లాల నుండి భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి కొండపైకి చేరడంతో వై జంక్షన్ వద్ద వాహనాల రద్దీతో ట్రాఫిక్ జామ్ తలెత్తింది, అంతే కాకుండా భక్తులకు ఆలయం చేరుకనేందుకు సైతం వాహనాలు అడ్డు రావడంతో ఇబ్బందులు చోటుచేసుకు న్నాయి, కాగా సమ్మక్క, సారలమ్మ జాతర నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో కొండగట్టుకు చేరుకున్న భక్తులు, శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు, ఒకవైపు పార్కింగ్ సమస్య వల్ల ఆలయం కు చేరుకోవడం కష్టతరం కాగా, ఆలయం వరకు చేరుకున్న తర్వాత కూడా స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో , క్యూలైన్లో నుండి దర్శనం నెమ్మదిగా సాగింది, వాహనాల రద్దీ పెరిగి రాకపోకలకు ఇబ్బందులు కలగడం తో, వాటిని నెమ్మదిగా క్రమబద్ధీకరించినందుకు పోలీసులు కూడా కష్ట పడాల్సి వచ్చింది, ఇటీవల కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రావడం వసతి గదులు మాల విరమణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దరిమిలా కొండగట్టుకు మరింత క్రేజ్ సంతరించుకుంది, అయితే భక్తుల రద్దీ రోజురోజుకి పెరిగిపోతున్న క్రమంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సెక్యూరిటీ, అధికారులు, సిబ్బంది సంఖ్యను పెంచి తగు ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు,

# కార్మికుల గుండెకు ఊపిరి మార్చి చివరినాటికి వైద్య కళాశాలలో క్యాత్ లాబ్

## అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసనసభలో ప్రకటించడం రామగుండం ప్రాంత ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తించింది. ముఖ్యంగా గోదావరిఖనిలో 75 రోజుల్లో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పడం, వైద్యులు- పారామెడికల్ సిబ్బంది నియామకాలపై స్పష్టత ఇవ్వడం కీలకంగా మారింది. అయితే ఈ హామీలు కాగితాలకే పరిమితమవుతాయా? లేక రామగుండం వైద్యశాల ముఖచిత్రాన్నే మార్చే స్థాయికి చేరుతాయా? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ.రామగుండం ప్రాంతం సింగరేణి బొగ్గగనుల కేంద్రం. వేలాది కార్మికులు, వారి కుటుంబాలు ఈ ప్రాంతంలో నివసిస్తూ ప్రభుత్వ, సింగరేణి ఆస్పత్రులపైనే పూర్తిగా ఆధారపడుతున్నారు. గనుల్లో పనిచేసే కార్మికులకు గుండె, ఊపిరితిత్తుల, ఎముకల సమస్యలు అధికం. అయినా గోదావరిఖని, రామగుండం ప్రాంతాల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు లేకపోవడం చాలాకాలంగా ప్రజలను వేధిస్తున్న సమస్య. చిన్న చికిత్సలకే హైదరాబాద్, కరీంనగర్‌కు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉంది.ఈ నేపథ్యంలో క్యాత్ ల్యాబ్ ఏర్పాటు ప్రకటన అత్యంత కీలకం. గుండె సంబంధిత అత్యవసర చికిత్సలకు క్యాత్ ల్యాబ్ ఉండటం ప్రాణాలను కాపాడే అంశం. ఇప్పటివరకు గుండెపోటు వచ్చిన రోగిని దూర ప్రాంతాలకు తరలించాల్సి రావడంతో అమూల్యమైన సమయం వృథా అవుతోంది. 75 రోజుల్లో క్యాత్ ల్యాబ్ ప్రారంభమైతే గోదావరిఖని, రామగుండం మాత్రమే కాకుండా పెద్దపల్లి జిల్లా మొత్తం లాభపడుతుంది. కానీ గతంలోనూ పలు సార్లు ఆధునిక సదుపాయాలపై హామీలు ఇచ్చి అమలు జరగని ఉదాహరణలు ఉండటంతో ప్రజల్లో కొంత సందేహం కూడా కనిపిస్తోంది.డిప్యూటీ సీఎం చెప్పిన మరో కీలక అంశం వైద్యుల నియామకాలు. 32 మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని, 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మార్చి నాటికి సింగరేణి ఆస్పత్రుల్లో ఖాళీలన్నీ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

- కమాన్‌పూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని రెండు నెలలలోగా పూర్తి చేయాలి
- పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగిరి మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

రామగిరి, ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం చందనపూర్ గ్రామంలో జడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలలను, రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్, లక్ష్మి ్మనగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ, ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాలలో పిల్లలకు అందుతున్న విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు యూ.ఐ.డి.సి లో అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలలో ఏదైనా అవసరాలు ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం రత్నాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీని పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అంతకుముందు కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయం పనులను కలెక్టర్ పరిశీలించి రెండు నెలల లోగా భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు నూతన తహసిల్దార్ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజ రాణి, మంథని డీఈపిఆర్ అప్పల నాయుడు, ఏఈలు వరలక్ష్మి ్మ, జగదీష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు రవిశంకర్, మహేష్ తదితరులున్నారు.

# ఇసుక అక్రమ రవాణకు అడ్డుకట్ట ఏదీ?

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం లో ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ కొనసాగుతుంది. ఉదయం ఏడు గంటలకే ఇసుక ట్రాక్టర్లు రోడ్డెకుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు మీసేవ లో ఇసుక అనుమతి కోసం దరఖాస్తు చేసుకొని నిర్ణీత చలాన్ అమౌంట్ చెల్లించిన తరువాత మాత్రమే ఇసుక డెలివరీ అవుతుంది. కానీ పై నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ట్రాక్టర్ యజమానులు తమకు ఇష్టం వచ్చిన ధరకు విక్రయిస్తూ వేళాపాల లేకుండా సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల నిఘా లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. గాగిరెడ్డిపల్లి రోడ్ నుండి ఇసుక లోడ్ ట్రాక్టర్లు నిత్యం వస్తున్నాయి. వచ్చే దారిలో స్పీడ్ లిమిట్ కూడా పాటించకుండా ఇష్టారాజ్యంగా డ్రైవర్లు ట్రాక్టర్లు నడుపుకుంటు వస్తున్నారని ఇతర వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక లోడ్ తో ఉన్న స్పీడ్ కంటే డెలివరీ అయిన తరువాత వాళ్ళు వెళ్లే స్పీడ్ చూస్తే ఖంగు తినాల్సిందే అని వివిధ గ్రామాల ప్రజలు ప్రభాత వార్త తో ఆరోపిస్తున్నారు.

# ఏపీపీగా దూడం వెంకటసాంబమూర్తి నియామకం

పెద్దపల్లి-ప్రభాతవార్త:

పెద్దపెల్లి సీనియర్ సివిల్ జడ్జి మరియు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా సీనియర్ నాయ్యవాది దూడం వెంకట సాంబమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం తరుపున పోలీస్ క్రిమినల్ కేసుల్లో వాదనలు వినిపించనున్నారు. ప్రభుత్వ ప్రయోజనాల పరిరక్షణకు అనుగుణంగా న్యాయపరమైన వ్యవహారాల్లో తగిన చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు, గోపగాని సారయ్య గౌడ్, నూగిళ్ళ మల్లయ్య, పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, బార్ సీనియర్ మరియు తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్



**వరంగల్, ప్రభాతవార్త 6 జనవరి 2026 :**

జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పట్టణాల పరిధిలో ముసాయిదా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ 31న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి, అన్ని మున్సిపాలిటీల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపారని గుర్తు చేశారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, వాటిని పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంకనూ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తుది జాబితాను వెలువరించకముందే గడువు (జనవరి 8) లోగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయాల్సిన వాటిని తగిన ఆధారాలు పరిశీలించి తప్పనిసరిగా సవరిస్తామని, ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో డూప్లికేషన్ లేకుండా, ఇతర వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లను వారు నివసిస్తున్న వార్డు పరిధిలోని ఓటరు జాబితాలోకి చేర్చడం, కుటుంబ సభ్యులైన ఓటర్లు అందరూ సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముసాయిదా జాబితాలో ఎక్కడైనా మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే, తగిన ఆధారాలతో వివరాలు అందించాలని, వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని అన్నారు. అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, వాటిని పరిష్కరించిన మీదట ఈ నెల 10న తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజేపీ నుండి హరిశంకర్, ఏఐఎంఐఎం సయ్యద్ ఫైజుల్లా, వైఎస్సార్ సిపి రజనీకాంత్, టిడిపి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# కార్మికుల గుండెకు ఊపిరి మార్చి చివరినాటికి వైద్య కళాశాలలో క్యాత్ లాబ్

## రామగుండం వైద్యశాలపై ప్రభుత్వ హామీలు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన అమలే అసలు పరీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసనసభలో ప్రకటించడం రామగుండం ప్రాంత ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తించింది. ముఖ్యంగా గోదావరిఖనిలో 75 రోజుల్లో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పడం,




వైద్యులు–పారామెడికల్ సిబ్బంది నియామకాలపై స్పష్టత ఇవ్వడం కీలకంగా మారింది. అయితే ఈ హామీలు కాగితాలకే పరిమితమవుతాయా? లేక రామగుండం వైద్యశాల ముఖచిత్రాన్నే మార్చే స్థాయికి చేరుతాయా? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. రామగుండం ప్రాంతం సింగరేణి బొగ్గుగనుల కేంద్రం. వేలాది కార్మికులు, వారి కుటుంబాలు ఈ ప్రాంతంలో నివసిస్తూ ప్రభుత్వ, సింగరేణి ఆస్పత్రులపైనే పూర్తిగా ఆధారపడుతున్నారు. గనుల్లో పనిచేసే కార్మికులకు గుండె, ఊపిరితిత్తుల, ఎముకల సమస్యలు అధికం. అయినా గోదావరిఖని, రామగుండం ప్రాంతాల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు లేకపోవడం చాలాకాలంగా ప్రజలను వేధిస్తున్న సమస్య. చిన్న చికిత్సలకే హైదరాబాద్, కరీంనగర్కు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో క్యాత్ ల్యాబ్ ఏర్పాటు ప్రకటన అత్యంత కీలకం. గుండె సంబంధిత అత్యవసర చికిత్సలకు క్యాత్ ల్యాబ్ ఉండటం ప్రాణాలను కాపాడే అంశం. ఇప్పటివరకు గుండెపోటు వచ్చిన రోగిని దూర ప్రాంతాలకు తరలించాల్సి రావడంతో అమూల్యమైన సమయం వృథా అవుతోంది. 75 రోజుల్లో క్యాత్ ల్యాబ్ ప్రారంభమైతే గోదావరిఖని, రామగుండం మాత్రమే కాకుండా పెద్దపల్లి జిల్లా మొత్తం లాభపడుతుంది. కానీ గతంలోనూ పలు సార్లు ఆధునిక సదుపాయాలపై హామీలు ఇచ్చి అమలు జరగని ఉదాహరణలు ఉండటంతో ప్రజల్లో కొంత సందేహం కూడా కనిపిస్తోంది. డిప్యూటీ సీఎం చెప్పిన మరో కీలక అంశం వైద్యుల నియామకాలు. 32 మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని, 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మార్చి నాటికి సింగరేణి ఆస్పత్రుల్లో ఖాళీలన్నీ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. వాస్తవానికి రామగుండం వైద్యశాలల్లో సమస్య సదుపాయాల కంటే సిబ్బంది కొరతే ఎక్కువ. ఒక్కో డాక్టర్పై రోజుకు వందల మంది రోగుల భారం పడుతోంది. దీనివల్ల సరైన పరీక్షలు, సమగ్ర చికిత్సలు అందడం లేదు. కొత్త నియామకాలు జరిగితే సేవల నాణ్యత మెరుగయ్యే అవకాశం ఉంది. అయితే నియామకాలు మాత్రమే సరిపోవు. వైద్యులు పనిచేయడానికి అవసరమైన పరికరాలు, మందులు, మౌలిక వసతులు కూడా సమానంగా ఉండాలి. ప్రస్తుతం చాలా సింగరేణి ఆస్పత్రుల్లో స్కానింగ్, ల్యాబ్ పరీక్షలకు అవసరమైన పరికరాలు పరిమితంగా ఉన్నాయి. మందుల కొరత కూడా తరచూ వినిపించే ఆరోపణే. విశ్రాంత ఉద్యోగులు మందులు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పడం ఒక కొత్త ఆలోచనైనా, దాన్ని ఎలా అమలు చేస్తారన్నది స్పష్టత కావాల్సిన అంశం. రామగుండం వైద్యశాల అభివృద్ధి కేవలం సింగరేణి కార్మికులకే కాదు, పరిసర గ్రామీణ ప్రజలకు కూడా అవసరం. ప్రైవేట్ ఆస్పత్రుల ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ వైద్యశాలలే ఆశ్రయం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలైతే రామగుండం వైద్య వ్యవస్థకు కొత్త ఊపిరి వస్తుంది. మొత్తంగా చూస్తే, డిప్యూటీ సీఎం ప్రకటనలు రామగుండం ప్రజలకు ఆశను ఇచ్చాయి. కానీ ఈ హామీలను కాలపరిమితిలో పూర్తి చేయడమే ప్రభుత్వానికి అసలు పరీక్ష. క్యాత్ ల్యాబ్ నిజంగా 75 రోజుల్లో ప్రారంభమవుతుందా? వైద్యులు, సిబ్బంది నియామకాలు కాగితాలకే పరిమితమవుతాయా? లేక రామగుండం వైద్యశాలపై ఉన్న ప్రజల నమ్మకాన్ని తిరిగి తీసుకురావడంలో ప్రభుత్వం విజయవంతమవుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం కాలమే చెప్పాలి. ఇప్పటికైనా మాటలకే కాకుండా పనిలోనూ మార్పు కనిపిస్తేనే రామగుండం వైద్యశాలపై ఆశలు నిజమవుతాయి.

# తోక పేరుతో పాఠశాల మోసం.. చర్యలు తీసుకోవాలి

## ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



తోక పేరుతో చలామణి అవుతూ విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ పాఠశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేష్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని సంజయ్ గాంధీ నగర్లో ఉన్న పాఠశాల 'గ్లోబల్ ఎడ్జ్' అనే తోక పేరుతో ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. జీవో ఎంఎస్ నెం. 91ను పాటించకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాలలే తప్పుడు ప్రచారాలకు పాల్పడితే సమాజానికి ఏ సందేశం వెళ్తుందో ఆలోచించాలని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధమైన తోక పేర్లను వెంటనే తొలగించి, బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ కార్యదర్శి మాతంగి సాగర్తో పాటు గొడిసెల ప్రణీత్, తడిగుప్పుల సాయి అను, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# సింగరేణి స్థాయి హాకీ పోటీలు ప్రారంభం

## ఆర్జీ-I జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పోటీలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**





వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ స్థాయి హాకీ వార్షిక క్రీడా పోటీలు ఆర్జీ–1 జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆర్జీ–1 జీఎం లలిత్ కుమార్ జెండా ఆవిష్కరణ చేసి, టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు.

### క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం

క్రీడాకారులకు జీఎం సూచనలుఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి లలిత్ కుమార్ మాట్లాడుతూ.. సింగరేణి స్థాయి హాకీ పోటీల్లో భాగంగా ఈరోజు ఆర్జీ–1, ఆర్జీ–2, కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా జట్లు పరస్పరం తలపడనున్నాయని తెలిపారు. అలాగే మందమర్రి, బెల్లంపల్లి శ్రీరాంపూర్, ఆర్జీ–3 భూపాలపల్లి, మణుగూరు, ఇల్లందు ఏరియాల జట్లు కూడా ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని వివరించారు. క్రీడలు జీవితంలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని, ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. సాధించిన జట్ల ఫైనల్స్‌ను ఆర్జీ–1లో నిర్వహించి, కోల్ ఇండియా స్థాయి పోటీలకు పంపుతామని వెల్లడించారు. ఈ సందర్భంగా గతంలో సింగరేణి తరఫున కోల్ ఇండియా స్థాయిలో హాకీ పోటీల్లో రాణించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీనియర్ క్రీడాకారులను శాలువాలతో సత్కరించి, పూల బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, ఎస్‌వోటు జీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధులు పెరుమాళ్ల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు, ఎక్స్‌ప్లోరేషన్ డీజీఎం రమేష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు. అలాగే అన్ని ఏరియాల క్రీడా పర్యవేక్షకులు జాన్స్ వెస్లీ, సీహెచ్ అశోక్, పర్స శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, హెచ్ రమేష్, సమన్వయకర్త సామల సత్యనారాయణతో పాటు సింగరేణి సంస్థకు చెందిన అన్ని ఏరియాల హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

### -- గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను కైవసం చేసుకుని కాషాయ జెండా



ఎగరవేయడానికి బిజెపి శ్రేణులంతా తగిన కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ మున్సిపాలిటీల అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించాయన్నారు. రోజురోజుకి మున్సిపాలిటీల పరిధి విస్తరిస్తున్న... సరైన మౌళిక వసతులు కల్పించలేని పరిస్థితులలో దుర్భర స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని, ఇప్పటి వరకు ఒక్క రూపాయి అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చిందని, నేడు కూడా అడ్డదారుల్లో అధికారం పొందడానికి అనేక ప్రయత్నాలు మొదలుపెట్టిందన్నారు. పట్టణ ఓటర్లు కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహాయ, సహకారాలతో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి, పట్టణ ముఖచిత్రాన్ని మార్చడానికి తగిన కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నాయకులు పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, తుర్పాటి రాజు, కొలగాని రాజు, ర్యాకం శ్రీనివాస్, రమణారెడ్డి, దేంచనాల శ్రీనివాస్, మోడపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
హుజురాబాద్ పట్టణం నుండి అక్రమంగా ఇతర ప్రాంతాలకు లారీలో తరలిస్తున్న 290 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని హుజురాబాద్ పోలీసులు సోమవారం అర్ధరాత్రి పట్టుకున్నారు. హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ కథనం ప్రకారం... హుజురాబాద్ పట్టణ శివారులోని బాలాజీ ట్రేడర్స్ లో పిడిఎస్ బియ్యం లారీలో తరలించడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం రావడంతో అర్ధరాత్రి పోలీసులు ట్రేడర్స్ కు చేరుకోవడంతో పోలీసులను చూసిన కూలీలు పరారయ్యారు. వెంటనే 290 క్వింటాలతో ఉన్న లారీని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఈ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అందజేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## చిన్న అవగాహనతో ప్రమాదాలు దూరం

### -- ఎంవిఐ కంచి వేణు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:
చిన్న అవగాహనతో ప్రమాదాలు దూరం అవుతాయని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన



మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రజలకు తెలిసి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులకు తెలియడం వల్ల భవిష్యత్తులో సమాజంలో రోడ్డు ప్రమాద రహితంగా మారుతుందని, ఈ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమ, నిబంధనలు వివరించాల్సి ఉంటుందన్నారు. బాల్య దశలోనే వారికి రోడ్డు భద్రత నియమాలు తెలపడం వల్ల వారు యువకులుగా మారిన తర్వాత ఖచ్చితంగా నియమ, నిబంధనలు పాటిస్తారని అన్నారు. ఈ పరిస్థితి వస్తే రాబోయే తరంలో రోడ్డు ప్రమాదాల నివారణ సులభం అవుతుందని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి నడపడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన ఉంటే భవిష్యత్తు లో అలాంటి తప్పులు జరగవన్నారు. ప్రమాదాల నివారణకు విద్యార్థులు, ప్రజలు బాధ్యత వహించాలని అన్నారు. భవిష్యత్తు తరానికి రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రమాదాలను తగ్గించి, ప్రాణాలను కాపాడటం జరుగుతుందని అన్నారు. వ్యాస రచన పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరేం సంజీవ రెడ్డి, హుజురాబాద్ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, పి. సతీష్, విన్సెంట్ జార్జ్, ముచ్చ నారాయణ రెడ్డి, రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి, రవిందర్, కిరణ్ కుమార్, కోటేశ్వర్, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధంతో బలి...

## జీపి కార్మికుడి ఆత్మహత్య

### -- భార్య, ప్రియుడు రిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీకాంత్ (30) ఆత్మహత్య కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. శ్రీకాంత్ మృతికి కారణమైన అతని భార్య రుక్మిణి, ఆమె ప్రియుడు గాజుల అరవిందలను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని కమలాపూర్ సిఐ హరికృష్ణ వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం... గూడూరుకు చెందిన శ్రీకాంత్‌కు వంగపల్లి గ్రామానికి చెందిన రుక్మిణితో ఏడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక బాబు, ఒక పాప ఉన్నారు. అయితే గత కొంతకాలంగా రుక్మిణికి అదే గ్రామానికి చెందిన గాజుల అరవింద్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయమై దంపతుల మధ్య తరచూ ఘర్షణలు జరుగుతుండేవి. కుటుంబ కలహాలు, భార్య ప్రవర్తనతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీకాంత్, గత నెల 30 (30.12.2025)వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. మృతుడి తల్లి కుమ్మరి శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తన కొడుకు చావుకు కోడలు రుక్మిణి, ఆమె ప్రియుడు అరవిందే కారణమని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు, నిందితులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని మంగళవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

## చెల్పూర్ లో స్నేహిత - 2 కార్యక్రమం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో స్నేహిత - 2 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలపై కొంత మంది రకరకాలుగా ఇబ్బందులు పెడుతూ, వారిని పైకి ఎదగకుండా చేస్తుంటారని, అలాంటి సంఘటనలను



అమ్మాయిలు ధైర్యంగా ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఈవ్ టీజింగ్ లకు పాల్పడితే ధైర్యంగా పోలీసులకు తెలియజెప్పాలని అన్నారు. గుడ్ టచ్... బ్యాడ్ టచ్... గురించి తప్పనిసరిగా తెలిసి ఉండాలని అన్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఉంచుతున్నామని, దానిలో అమ్మాయిలకు కలిగే అసౌకర్యాలకు, ఇతర ఇబ్బందులను చీటీ రూపంలో రాసి వేయాలని అన్నారు. ఏ సమస్య అయినా పరిష్కరించడానికి షీ టీం గానీ, ఇతర కమిటీ సభ్యులు గానీ సహాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, చందు, చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసిదాస్, డాక్టర్ జరీనా, ఏఎన్ఐ కమల, ఏఈఓ నిఖిల్, కానిస్టేబుల్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త
మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన దొడ్డ సురేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన ఆర్థికసహాయం చెక్కును సర్పంచ్ భూక్య మంగీలాల్ మంగళవారం అందజేసారు. ఇటీవల సురేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60వేలు మంజూరయ్యాయి. సదరు చెక్కును ఆయనకు మంగళవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తౌటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపిసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, వార్డు సభ్యుడు శ్రీను, పార్టీ నాయకులు దేవేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాకాంతం పాల్గొన్నారు.

## విధులకు వెళుతూ...అనంతలోకాలకు

## గుండెపోటుతో విద్యుత్ ఉద్యోగి మృతి

గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త
విధి నిర్వహణకు వెళుతూ మార్గమధ్యంలో గుండెపోటుకు గురై విద్యుత్ ఉద్యోగి మృతిచెందిన సంఘటన మంగళవారం గూడూరులో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. నర్సంపేట ప్రాంతానికి చెందిన రౌతు మహేందర్ (50) విద్యుత్‌శాఖలో జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహి స్తున్నాడు. తాను విధులు నిర్వ హించే మహబూబాబాద్ పట్ట ణానికి రోజు మాదిరిగానే మంగ ళవారం ఉదయం కూడా తన ద్విచక్రవాహనంపై వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో గూడూ రు దాటిన తర్వాత రేగడితండా సమీపంలో విపరీతంగా ఛాతినొప్పి రావ డంతో ఆసుపత్రిలో చూపించుకోవడానికి తిరుగుముఖం పట్టాడు. అక్కడే ఇద్దరు యువకులు లిఫ్ట్ అడగడంతో వారి సాయంతోనే గూడూరు సిహెచ్‌సికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు గుర్తించారు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, డిపార్ట్‌మెంట్ సహ ఉద్యోగులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. మహేందర్ మృతి వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి సిహెచ్‌సికి చేరుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.

## మర్రిపల్లిగూడెంలో ఇంట్లో దొంగతనం...

### -- కేసు నమోదు... సిఐ హరికృష్ణ

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో కన్నెవేని శ్రీలత - తిరుపతి ఇంట్లో దొంగతనం జరిగగా ఈ విషయాన్ని తిరుపతి కమలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.... మంగళవారం ఉదయం 10.30 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి, బీరువాలో ఉన్న రెండు జతల కమ్మలు, రెండు బంగారు బిల్లలు (మొత్తం ఒక తులం బంగారం) దొంగతనం చేసి తీసుకొని పోయారని ఫిర్యాదులో తెలిపారు. దొంగిలించిన బంగారం విలువ అందాదా 70 వేల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు, దొంగతనానికి సంబంధించిన సిసి టివి ఫుటేజీలు, సాక్ష్యాలను పరిశీలిస్తున్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# గ్రామంలో చెత్త తొలగింపుకు స్పెషల్ డ్రైవ్‌సర్పంచ్ జంగ శిరీష

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పేరుకుపోయిన



చెత్త నిల్వ తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం మొత్తం కలియ తిరిగి వార్డులలో పేరుకుపోయిన వివిధ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కొరకు గ్రామంలో మంగళవారం రోజున స్పెషల్ డ్రైవ్ చేపట్టి చెత్త తొలగింపున కు సుందరగిరి గ్రామ పంచాయతీ పాలకవర్గం కలిసి పారిశుధ్యం కొరకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెడ బోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, పెసరి రాధాకృష్ణ, ఎనగందుల రాజేశ్వరి, పంచాయతీ సెక్రెటరీ గొల్లెన సంపత్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రాజనీతి శాస్త్రవిభాగంలో శ్రీనివాస్ కు డాక్టరేట్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం పరిశోధకులు ఇందుర్తి గ్రామస్థులు లోకిని శ్రీనివాస్ డాక్టరేట్ సాధించాడు. "ఖమ్మం జిల్లాలో గిరిజన మహిళ సాధికారతఒక అధ్యాయనం" అనే అంశంపై చేసిన వివరణాత్మక పరిశోధనకు గాను కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటిస్తున్నట్లు



కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ కి చెందిన రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ జి.వీరన్న పర్యవేక్షణలో లోకిని శ్రీనివాస్ పరిశోధన పూర్తి చేశారు. అలాగే పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్ లలో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, కేయూ జేఏసీ నిర్వహించిన మహా పాదయాత్రలో లోకిని శ్రీనివాస్ క్రియాశీలక భాగస్వామ్యం అయ్యాడు. లోకిని శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం, ఇందుర్తి గ్రామానికి చెందినవారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన లోకిని శ్రీనివాస్ ను యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, బంధు మిత్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# ఖాదర్ గూడెం గ్రామ సరిహద్దులు ఏర్పాటు చేయాలి..

## తాహసిల్దార్ కు సర్పంచ్ అక్షయ శ్రీనివాస్ వినతి.

మానకొండూర్: ప్రభాతవార్త:

మండలంలోని చెంజర్ల రెవెన్యూ గ్రామ పరిధిలోని ఖాదర్ గూడెం గ్రామ పంచాయితీ ఆధీనంలో ఉన్న రెవెన్యూ సర్వే నెంబర్లు,గ్రామ సరిహద్దులు నిర్ణయించాలని కోరుతూ ఖాదర్ గూడెం గ్రామ సర్పంచ్ కనవేని అక్షయశ్రీనివాస్,వార్డు సభ్యులు తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు.గ్రామం



నక్షామ్యాప్ అందజేయాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అధికారులు రెవెన్యూ రికార్డుల ఆధారంగా గ్రామ సరిహద్దులు ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.సరిహద్దులు నిర్ణయించకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు.అధికారులు స్పందించి గ్రామ హద్దులు నిర్ణయించాలని సర్పంచ్ అక్షయశ్రీనివాస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట..

## విద్యుత్ సమస్యలు పరిష్కారమే లక్ష్యం

## కరీంనగర్ రూరల్ డిఈ(ఆపరేషన్)తిరుపతి

మానకొండూర్: ప్రభాతవార్త:

ట్రాన్స్ కో వరంగల్ సీఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి సూచన మేరకు కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ రూరల్ డిఈ(ఆపరేషన్) తిరుపతి మాట్లాడుతూ..విద్యుత్ ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖ




ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.గ్రామాలలోని ప్రతి వాడలో తిరిగి క్షేత్రస్థాయిలో ఉన్న విద్యుత్ సమస్యలు పరిశీలించడం జరుగుతుందని,విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని పరిష్కరిస్తామన్నారు.అల్గునూర్ ఏడిఈ ఈఎల్పి రాజు మాట్లాడుతూ.. గ్రామాలలో ఉన్న విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. ప్రజాప్రతినిధులు,రైతులు,ప్రజల సహకారంతో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని రాజు పేర్కొన్నారు.అంతకు ముందు గ్రామ ప్రజాప్రతి నిధులు, అధికారులు,సిబ్బంది ప్రజాబాట ప్లెక్సీ తో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నందగిరి కనకలక్ష్మి మ్రరవీంద్రాచారి,ఉప సర్పంచ్ కుమార్,మానకొండూర్ విద్యుత్ ఏఈ సత్యనారాయణ,అల్గునూర్ ఏఈ వెంకటరెడ్డి,వార్డు సభ్యులు,విద్యుత్ అధికారులు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# పీఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం పీ ఆర్ టీ యు, టీ ఎస్ చిగురుమామిడి మండల శాఖ తరపున మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



చిగురుమామిడి లో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, చిగురు మామిడి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్, ఎంపీడీవో విజయ్ కుమార్, తహసిల్దార్ రమేష్, మండల విద్యాధికారిని పావని, మండల పరిషత్ సూపరింటెంట్ ఖాజా మొయినిద్దీన్, చిగురు మామిడి ప్రధానోపాధ్యాయులు ఇర్షద్, చిగురుమామిడి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్ రెడ్డి, రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి తిరుపతి నాయక్, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగారెడ్డి, మల్లినాథ శాస్త్రి, రామ్ కిరణ్, శివరాం ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపిణి

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని వెల్ది గ్రామంలో మంగళవారం మహిళ స్వశక్తి సంఘ భవనంలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన చీరలను గ్రామ సర్పంచ్ పెంచాలా కిషన్ రావు , ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాజీ దేశ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని ప్రతి మహిళకు చీరను అందించడమే లక్ష ్యం అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు రుద్రవరం కనక లక్ష్మి మ్మ, సీఏ లు అరుణ, వనిత, మహిళలు పాల్గొన్నారు.



# తెగిపోయిన కెనాల్స్ కు మరమ్మత్తులు ఏవి?

## కెనాల్స్ ఉన్నా సాగునీరు అందక రైతన్నల ఇబ్బందులు

## రైతుల కష్టాలు పట్టించుకోని మంత్రి తీరుపై సిపిఐ నాయకుల ధ్వజం..

చిగురుమామిడి, ప్రభాత వార్త :

గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పీచుపల్లి,రేకొండ,బొమ్మనపల్లి, తదితర గ్రామాల్లో చాలాచోట్ల కెనాల్స్ తెగిపోయి రైతులకు భారీ నష్టం జరిగిన ఇప్పటివరకు పట్టించుకునే నాథుడే లేడని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి అందే స్వామి ధ్వజమెత్తారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వర్షాలతో తెగిపోయిన కెనాల్స్ ను



అక్కడి రైతులతో కలిసి సందర్శించారు. రైతులు నార్లు పోసుకొని ముదిరిపోతున్నప్పటికీ ఇప్పటివరకు సాగునీరు విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తెగిపోయిన కాలువలకు మరమ్మతులు చేపట్టి సాగునీరు విడుదల చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సాగునీటితో కళకళలాడాల్సిన కాలువలు,నీరు లేక ఎడారిలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గంలో కాలువల పరిస్థితి ఇలా ఉంటే రైతులు పంటలు ఎలా పండించాలో చెప్పాలని ప్రశ్నించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ఇప్పటివరకు కెనాల్ నిర్మాణం కోసం తట్టెడు మట్టి తీయలేదని మండిపడ్డారు. హైదరాబాద్ కు మంత్రి పొన్నం ఇన్చార్జి గా ఉండడంతో ఇక్కడ అధికారులు రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు.బావుల్లో ఉన్న నీటితో ప్రస్తుతం రైతులు పొలాలు దున్ని నాట్లు వేస్తున్నారని, మరో రెండు నెలల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉందని, దీంతో రైతులు పెద్ద ఎత్తున మరోసారి నష్టపోయే అవకాశం ఉందని, మంత్రి గుర్తించి వెంటనే కాలువలకు మరమ్మతులు చేసి సాగునీరు అందించాలని వారు మంత్రిని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పైడిపల్లి వెంకటేష్,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి,మాజీసింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,,సిపిఐ మండల నాయకులు మావురపు రాజు,గందె కొమురయ్య,మహంకాళి రాములు, రైతులు పీచు అమరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## మహిళా శిశు సంక్షేమ శాఖ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ ఉన్నత పాఠశాల, రామకృష్ణ కాలనీ లో గల గన్నేరువారం మహాత్మ జ్యోతి రావు ఫూలే గురుకుల హాస్టల్ లో మంగళవారం సురక్షి త బాల్యం కోసం స్నేహిత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని సెల్ ఫోన్ ద్వారా అనేక అనర్థాలు ఉన్నాయి అని, దాని ద్వారా మంచి కంటే చెడు ఎక్కవ ఉంది అని తెలిసి తెలియక చెడు దారిలో వెళ్ళ వద్దు అన్నారు, చిన్న వయసు లో వాహనాలు నడపటం, ఆల్కహాల్ సిగరెట్ తాగడం ద్వారా శారీరకంగా, మానసికంగా అనేక ఇబ్బందులు వస్తాయి అని తెలిపారు, సేఫ్ టచ్ ఆన్ సేఫ్ టచ్, విద్య యొక్క ప్రాముఖ్యత, స్వీయ రక్షణ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ యొక్క సేవల గురించి అవగాహన కలిపించారు. పిల్లల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జావేరియా అవగహన కలిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, వెంకటరమణ, పోలీస్, ఏ ఎన్ ఎమ్, టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.